

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శనివారం
20-4-2024
పేజీలు 7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

పంతం నెగ్గించుకున్న 'బండారు'

కూటమి ఉమ్మడి అభ్యర్థిగా మాడుగుల నుంచి బరిలోకి..

మల్లవరపు శ్రీనివాసరావు
(సూర్య ఉత్తరాంధ్ర ప్రధాన ప్రతినిధి)

పార్టీ పుట్టుక నుంచి కార్యకర్తగా, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగిన మాజీ మంత్రి బండారు చివరకు పార్టీలో తన పట్టును నిరూపించు కున్నారు. పరవాడ నియోజ కవర్గం నుంచి ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ఎది గిన బండారు, నియోజకవర్గాల పునర్వి భజన అనంతరం పరవాడ పెందు ర్తి నియోజకవర్గంగా రూపాంత రం చెందిన అనంతరం రాజ కీయంగా ఆయనకు అంత గా కలిసిరాలేదు. 2019 ఎన్నికల్లో ఆయన రాజకీ యాల్లో ఓనమాలు తెలియ ని ప్రస్తుత ఎమ్మెల్యే అదీప్ రాజ్ చేతిలో ఓటమి పాల య్యారు. అయితే ఈ అయిదే ళ్ళలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, క్యాడర్‌తో పాటు ఆపార్టీకి చెందిన బడా నేతలు సైతం తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొన్నారని చెప్పక తప్పదు. అయితే దీన్ని సైతం భేఖాతరు చేస్తూ పార్టీ గొంతుకై బండారు తన గళాన్ని వినిపిస్తూ తన దైన శైలితో పార్టీ ప్రతిష్టను కాపాడుతూ వచ్చారని చెప్పక తప్పదు. పార్టీ క్యాడర్‌లో జవసత్వాలు నింపేందుకు బండారు చేయని ప్రయత్నం లేదు. అధికార పక్షం ఏ చిన్న తప్పు చేసినా దానిపై తీవ్ర స్థాయిలో తప్పుపడుతూ నిత్యం వార్తల్లో కెక్కేవారు. ఇటీవల ఆయన రాష్ట్రపర్యాటకశాఖ మంత్రి ఆర్‌కె రోజాపై చేసిన వివాదస్పద వ్యాఖ్యలు రాజకీయంగా రాష్ట్రంలో ఎంతటి దుమారం లేపాయో తెలిసిందే. అలాంటి బండారు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ సార్వత్రిక ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా పెందుర్తి నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించడంతో బండారు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. దీంతో ఆయన ఎమ్మెల్యే సీటు దక్కించు కోవడానికి ఆప సోపాలు పడాల్సిన పరిస్థితి. ఒకానొక దశలో పార్టీ అధినేతపై తీవ్ర వత్తిడి తీసుకువచ్చినప్పటికీ సీటు విషయం తేలలేదు. ఇదే సమయంలో వైసీపీ నుంచి బండారుకు ఆహ్వానం, అనకాపల్లి వైసీపీ ఎంపి అభ్యర్థిత్వానికి బండారు పేరు పరిశీలనలో ఉందంటూ కొన్ని ప్రసారమా ధ్యమాల్లో వార్తలు హల్‌చల్ చేశా యి. దీనిపై బండా రు తాను బతికి నంతకాలం టీడీపీతోనే ఉంటానని ఘంటా పథంగా

అభ్యర్థుల ఎన్నికల ఖర్చు

ప్రతి పైసా వారి ఖాతాల్లో చూపాలి

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి
- ఆదేశించిన జిల్లా వ్యయ పరిశీలకుల బృందం

విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: జిల్లాలో పార్లమెంట్, శాసన సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో జరిగేలా చూడాలని వ్యయ పరిశీలకుల బృందం ప్రభాకర్ ప్రకాష్ రాజన్, ఆనంద్ కుమార్, ఆకాష్ దీప్ ఎన్నికల అధికారులకు, అక్కౌంటింగ్ బృందాలకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తో కలసి జిల్లా వ్యయ పరిశీలకుల బృందం తహసిల్దార్లు , ఎం.పి.డి .ఓ లు, సహాయ వ్యవ పరిశీలకులు,స్టాటిక్ సర్వలెన్స్ , ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వలేన్స్ , అక్కౌంటింగ్ టీం , ఎం సి ఎం సి , ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ ఎక్స్ట్రాండిచర్ మానిటరింగ్ కమిటి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయినందున అభ్యర్థి ఖర్చు చేసే ప్రతి పైసా అభ్యర్థుల ఖాతాల్లోనే జమ చేయాలనీ ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి ప్రతి ఒక్కరు పని చేయాలనీ తెలిపారు. సోషల్ మీడియాలో, టి వి , పత్రికలలో వచ్చే ప్రకటనలను లెక్కగట్టి సంబంధిత అభ్యర్థుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. బ్యాంకులలో అనుమానా స్పదంగా జరిగే లావాదేవీలు, బదిలీల పై బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి రోజు నివేదికలను అందించాలని తెలిపారు. క్షేత్ర స్థాయి లో వ్యవ పర్యవేక్షణ అధికారులు ప్రతి నియోజకవర్గం స్థాయి లో ప్రతి రోజు పర్యటించాలని తెలిపారు. వస్తు, నగదు పంపిణీ పై దృష్టి పెట్టి కేసు లు నమోదు చేయడం తో పాటు సమావేశాలకు, ప్రకటనలకు మిగతా 2లో

ముచ్చటగా మూడోసారి

'వంశీ'కి అదృష్టం వరించేనా!

నమ్మినవాళ్ళు నెగ్గిస్తారా? ముంచేస్తారా..!

పి.ఎ.రావు
(సూర్య బ్యూరో-విశాఖపట్నం)

విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇప్పుడో విలక్షణ నియోజకవర్గంగా ఉంది. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి బరిలో ఉన్న వాసుపల్లి గణేష్ కుమార్ ఓ వైపు.. ప్రజారాజ్యం, విలీనం తర్వాత కాంగ్రెస్..ఆ తర్వాత చాన్నాళ్లు అధికార వైసీపీలో పని చేసిన అనుభవం ఉన్న వంశీకృష్ణ శ్రీనివాస్ మరోవైపు. ఇలా ఈ ఎన్నికల్లో వారిద్దరి మధ్య పోటీ ఇప్పుడు హోరాహోరీగా నడుస్తోంది. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో దాదాపు అన్ని వర్గాలూ ఉన్నప్పటికీ శెట్టి బలిజలే విజయాన్ని ప్రభావితం చేస్తారనే నానుడి ఉంది. అదే విధంగా మత్స్యకార ఓటర్లు ప్రస్తుతం వాసుపల్లి వైపు మొగ్గు చూపిస్తున్నా ఎన్నికల నాటి పరిస్థితిని మాత్రం అంచనా వేయలేకపోతున్నామని రాజకీయ విశ్లేషకులే చెబుతున్నారు. ఇప్పుడు వంశీ పరిస్థితి చూస్తుంటే ఓటర్ల నాడి మాత్రం పట్టలేకపోతున్నామనే చెప్పొచ్చు. కూటమి తరఫున ఆయన బరిలో దిగినప్పటికీ బీజేపీ నేతలు అంతగా ఆయనకు మద్దతు పలకడం లేదని తెలుస్తోంది. అంతేకాకుండా జనసేన పార్టీ తరఫున కూడా ఒకరిద్దరు కార్పొరేటర్లు ఆయనకు ఎడంగానే ఉన్నారు. మరోవైపు గండి బాబ్జీ వంటి సీనియర్ టీడీపీ నేత సైతం వంశీకి పూర్తిస్థాయిలో సహకరించడం లేదనే ఆరోపణలున్నాయి. ఇంకోవైపు సీతంరాజు సుధాకర్ ప్రస్తుతం ఉత్తరం టీడీపీ పరిశీలకుడిగా వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఈ సారైనా వంశీకి అదృష్టం వరిస్తుందా అన్న మీమాంశలో జనం ఉన్నారు. అందుకే ఆయన్ను ముచ్చటగా మూడోసారి అంటూ పిలుస్తున్నారు.

నమ్మినవాళ్లూ నెగ్గిస్తారా?

వంశీకి విశాఖ దక్షిణంలో మంచి పరిచయాలే ఉన్నాయి. ఆయన వైసీపీలో పని చేసిన సమయంలో నేతలతో సత్సంబంధాలు నెరిపారు. అయితే ఆయన వైసీపీని వీడి జనసేనలోకి వెళ్లిపోవడంతో ఆ పరిచయాలన్నీ ఉపయోగపడతాయా..మనవాడే కదా ఓ సారి అవకాశం ఇచ్చి చూద్దామా అని కలిసి పనిచేస్తారో లేదో వేచి చూడాలి. అదే విధంగా కూటమి అభ్యర్థుల పరిస్థితి కూడా అంతగా బాలేదు. ఉన్నవాళ్ల మధ్య కూడా సఖ్యత కొరవడింది. సమీక్షల్లేవు. త్వరలో జనసేనాని విశాఖ దక్షిణంలో పర్యటించనున్నట్టు ఆ పార్టీ నేతలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఇకనైనా వంశీకృష్ణకు జనసేన సహా ఇతర పార్టీల నేతలు సహకరిస్తారా..లేదంటే అంటీముట్టనట్టు వ్యవహరిస్తారా అన్నది చూడాలి. మరోవైపు వాసుపల్లి గణేష్ కుమార్ తన దూకుడు పెంచారు. అన్ని వర్గాలతోనూ విస్తృత సమావేశాలు నెరుపుతున్నారు. వైసీపీలో చేరికల్ని ప్రోత్సహిస్తున్నారు. స్థానిక పెద్దల్ని కలుస్తూ మద్దతు కోరుతున్నారు. నిత్యం జనాలకు అందుబాట్లో ఉండేలా పేరు గాంచారు. అందుకే ఇప్పుడు దక్షిణ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారనే విషయమై తీవ్ర చర్చ నడుస్తోంది.

మంత్రి అమర్‌నాథ్ సమక్షంలో జనసేన నేతల చేరిక

గాజువాక, ఏప్రిల్ 19: స్థానిక ఫార్మాసిటీ కాలనీకి చెందిన సుమారు వందమంది జనసేన. కార్యకర్తలు, నాయకులు శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 85వ వార్డ్ కార్పొరేటర్ ఇళ్లపు ప్రసాదు, 85వ అధ్యక్షులు సోమనాయుడు, ఇళ్లపు వాసు నాయకత్వంలో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ జనసేన కార్యకర్తలకు నాయకులకు వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

అభిమానుల హోరతుల మధ్య

వెలగపూడి ప్రచారం



విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: అభి మానుల హారతులు, పూల మాలాంకరణల మధ్య విశాఖ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు జీవీఎంసీ 19వ వార్డు పెదజాలారిపేటలో విస్తృత ప్రచారం చేసారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు హాజరై ఇంటికి ఇంటికి తిరిగి అధికారంలోకి వస్తే తాము ప్రవేశపెట్టనున్న పథకాలను, మ్యానిఫెస్టోను వివరించారు. జయహో బీసీ మరియు తమ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. బీసీల రక్షణ కోసం తమ పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డులోని జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మామయ్యను ఆశీర్వదించండి: ధర్మాన శ్రావణి, గ్రీష్మ

- ఆప్యాయంగా పలకరిస్తూ... ప్రజలతో మమేకమవుతూ - జోరుగా..హుషారుగా..
- కృష్ణ దాస్ కోడళ్ళ ప్రచారం - పేటలో స్పీడందుకున్న దాసన్న ఎన్నికల ప్రచారం -
- ఉత్సాహంగా పాల్గొంటున్న నరసన్నపేట పట్టణ వైసీపీ శ్రేణులు

నరసన్నపేట, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: అమ్మా... మేం ధర్మాన కృష్ణదాస్ కోడళ్ళం... మామయ్య ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు..జగనన్న గుర్తు అయినటువంటి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మా మామయ్యను ఆశీర్వదించండి. అంటూ ఆప్యాయంగా పలకరిస్తున్నారు. ప్రేమ పూర్వకంగా... ఒద్దికగా ఒదిగిపోతూ.... పేద ప్రజలకు మేలు జగనన్నను మళ్ళీ గెలిపించాలని అభ్యర్థి స్తున్నారు.వందలాదిమంది మహిళలు పట్టణ పార్టీ శ్రేణులు వెంటనడవగా వడివడిగా జోరుగా హుషారుగా మిగతా 2లో

ఉమ్మడి ప్రభుత్వంలో అభివృద్ధికి పట్టం

5వ వార్డు ఎన్నికల ప్రచారంలో గంటా హామీ

విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు శుక్రవారం జి.వి.ఎం.సి. 5వ వార్డు పరిధిలోని సాయిరాం కాలనీ, మారికవలస, బోరవానిపాలెం, అంబేద్కర్ కాలనీ, పరదేశిపాలెం, రాజీవ్ గృహకల్ప, శారదానగర్ లలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 లో టిడిపి ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఈసారి అధికారంలోకి వచ్చిన వెంటనే అంతకు మించి అభివృద్ధికి పెద్దపీట వేస్తామని తెలిపారు. మధురవాడ సాయిరాంకాలనీలో కళ్యాణమండపం నిర్మిస్తామని, నీటి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. కూటమి నాయకత్వంలో అభివృద్ధి ఎజెండాతో ముందుకు వెళ్తామని మిగతా 2లో

రెడ్డి శాంతి సమక్షంలో టీడీపీ నేతల చేరిక

కొత్తూరు, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం ఒంట్రుజోల పంచాయితీ లో 21కుటుంబాల చెందిన వారు దేశం పార్టీని వీడి ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో వైసీపీ లో చేరారు. వారందరిని పార్టీ కండువా వేసి ఎమ్మెల్యే పార్టీ లోనికి ఆహ్వానించారు. కొత్తూరు పి ఎ సి యస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో వీరందరు పాతపట్నం లోని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కార్యాలయం నాకు వెళ్లి ఆమె మిగతా 2లో

ఆడపడుచుల గౌరవం పెంచే విధంగా జగనన్న పాలన

విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: మహిళా పక్షపాతిగా ఆడపడుచుల గౌరవం పెంచే విధంగా సీఎం జగన్మోహనరెడ్డి పరిపాలన చేస్తున్నారని విశాఖపట్నం వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు.శుక్రవారం సాయంత్రం ఆనందపురం మండలం చందక, గొట్టిపల్లి, కుశలవాడ గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎంపీ గా వున్నపుడు పార్లమెంటు లోమాట్లాడుతూ ఐ ఐ ఎం విశాఖపట్నం లోఏర్పాటు చేయాలనీ కోరానన్నారు, జగన్ మోహన్ రెడ్డి 100 ఎకరాల భూమి ని గంభీరం లో ఇవ్వడంతో జాతీయ స్థాయి విద్యా సంస్థ ఏర్పాటు అయిందన్నారు. జగనన్న మిగతా 2లో

అశేషజనం మధ్య

అయ్యన్న నామినేషన్

నర్సీపట్నం అర్బన్, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు నామినేషన్ సందర్భంగా తమ స్వగృహం నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు మిగతా 2లో

నూకాంబిక ఆశీస్సులతో

అట్టహాసంగా ఆడారి నామినేషన్

- ఊరేగింపులో పోటెత్తిన అభిమానం
- ఆడారి మంచి మెజార్టీతో విజయం ఖాయమన్న సుబ్బారెడ్డి

2 లో

అనకాపల్లిలో నామినేషన్ల సందడి

ఎంపీకి 4, అసెంబ్లీకి 6 నామినేషన్లు

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలలో శు క్రవారం జిల్లాలో అనకాపల్లి లోక్ సభకు 4గురు అభ్యర్థులు, 4 శాసనసభ స్థానాలకు 6గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మాడుగుల నియోజకవర్గం నుండి కరణం తిరుపతిరావు (స్వతంత్ర), పైలా ప్రసాదరావు (టిడిపి), పైలా ఈవీఎస్ నాయుడు (టిడిపి) ముగ్గురు అభ్యర్థులు, అనకాపల్లి నియోజకవర్గం నుండి కొణతాల రామకృష్ణ (జనసేన పార్టీ), నర్సీపట్నం నుండి చింతకాయల అయ్యన్న పాత్రుడు (టిడిపి) ఎలమంచిలి నుండి యు.వి.రమణమూర్తి రాజు (వైకాపా) నామినేషన్లు దాఖలు చేశారు.

విశాఖ పార్లమెంటుకు

ఆరు నామినేషన్లు

నామినేషన్ పత్రాలు స్వీకరించిన జిల్లా ఎన్నికల అధికారి మల్లికార్జున

విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: విశాఖపట్టణం పార్లమెంటు స్థానానికి రెండో రోజు నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు పోటెత్తారు. శు క్రవారం ఆరు నామినేషన్లు దాఖలు మిగతా 2లో

పాటెత్తిన జనసంద్రం

ఘనంగా కేకే రాజు నామినేషన్

వైవీ తోడురాగా జన ప్రభంజనం మధ్య నామినేషన్ దాఖలు

2 లో

పొటెత్తిన జనసంద్రం ఘనంగా కేకే రాజు నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న శ్రీ కేకే రాజు శుక్రవారం జన ప్రభంజనం మధ్య ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ మరియు రాజ్యసభ సభ్యులు శ్రీ వై.వి.సుబ్బారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా 49 వార్డు ఎన్ జి జి ఓ ఎస్ కాలనీలో గల శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని అక్కడ నుండి భారీ బైక్ ర్యాలీగా విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ కార్యాలయం వరకు చేరుకొని అక్కడ నుండి సీతమ్మధార ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఎంఆర్ఓ ఆఫీస్ లో గల విశాఖ ఉత్తర నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ కు తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత అనేక అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడం జరిగిందని ప్రజలు వైసిపి మళ్లీ గెలిపించాలని ఎంతో ఆతృతగా ఉన్నారని ఈ ఎన్నికల్లో ఎన్ని కూటములు వచ్చినా నేను 45000 ఓట్ల మెజారిటీతో గెలవడం తధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విశాఖ నగర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాస్, జివిఎంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మరియు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వార్డు ఇన్చార్జులు, వైయస్సార్ కార్యకర్తలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూకాంబిక ఆశీస్సులతో అట్టహాసంగా ఆడారి నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు కదం తొక్కారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కి అభిమాన జన సందోహం పోటెత్తింది. 14 వార్డులకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడంతో నియోజకవర్గంలోని రహదారులు కిక్కిరిసిపోయాయి. శుక్రవారం ఉదయం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గా నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి రాజ్యసభ సభ్యులు వై వీ సుబ్బారెడ్డి తో కలిసి ఆడారి ఆనంద్ కుమార్ గోపాలపట్నం నూకాంబికా ఆలయంలో అమ్మవారి ఆశీస్సులు తీసుకుని జ్ఞానాపురం జీవీఎంసీ జోనల్ కార్యాలయానికి భారీ ఊరేగింపుతో చేరుకున్నారు. గోపాలపట్నం నుంచి ఎన్ ఏ డి, కరాస, మర్రిపాలెం, కంచరపాలెం మీదుగా, ముఖ్య నాయకులు, ఆయా వార్డుల కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానుల తో కలిసి జ్ఞానాపురం జోనల్ కార్యాలయానికి చేరుకొని, ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నంలో అన్ని స్థానాల్లో వైసీపీ విజయం సాధిస్తుందని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్ నామినేషన్ వేశారని చెప్పారు. నియోజకవర్గంలో అత్యంత ప్రసిద్ధి చెందిన నూకాలమ్మ వారి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో శుభకరమని అన్నారు. ఆడారి ఆనంద్ కుమార్ మంచి మెజార్టీతో గెలవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసామన్నారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఓటమి భయంతోనే గుడికి తాళాలేశారని సుబ్బారెడ్డి మండిపడ్డారు. పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో వైసీపీకి సానుకూల పవనాలు ఉన్నాయన్నారు. ఆయా వార్డుల్లో ప్రచారానికి వెళ్ళినపుడు, వారి నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సమన్వయ కర్తగా బాధ్యతలు తీసుకున్న తరువాత ఆయా ప్రాంతాల్లో ఇప్పటి వరకూ దాదాపు రూ. 265 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్టు వెల్లడించారు. అలాగే తన సొంత నిధులతో అవసరమైన వారికి పెన్షన్ లు, విద్య, వైద్యానికి సంబంధించిన ఆర్థిక సహాయాలు అందినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని వివరించారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చు ప్రతి పైసా వారి ఖాతాల్లో చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసే ఖర్చును పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా ఎన్నికల దికారి నాగలక్ష్మి మాట్లాడుతూ కంట్రోల్ రూం నుండి పర్యవేక్షించడానికి , ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా వ్యయ కమిటి , సి విజిల్ , మీడియా మానటరింగ్ , ఎం సి సి , సోషల్ మీడియా తదితర విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో మార్చి 16 నుండి నేటి వరకు 92 లక్షల నగదు, 42 లక్షల విలువైన లిక్కర్ , 29 లక్షల విలువైన డ్రగ్స్ , 1 కోటి 81 లక్షల విలువైన బంగారు, వెండి వస్తువులు ,74 లక్షల విలువైన ఇతర సామాగ్రి ని కలిపి 4.2 కోట్లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ససమవేశంలో జాయింట కలెక్టర్ కార్తీక్, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్ , జిల్లా ఎస్ పి దీపిక , అడిషనల్ ఎస్ పి అస్మ ఫరిన్ డి.ఆర్.ఓ అనిత, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పరిశీలకుల సమీక్ష : వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత నియోజకవర్గాలకు చెందిన వ్యయ పర్యవేక్షణ బృందాలతో ఒక్కొక్కరితో పరిశీలకులు సమీక్షించారు. నియోజక వర్గాల వారీగా పర్యవేక్షణలు చేపట్టాలని, క్షేత్ర స్థాయి లో సందేహాలు ఏమైనా ఉన్నట్లయితే వ్యక్తి గత నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

మామయ్యను ఆశీర్వదించండి: ధర్మాన శ్రావణి, గ్రీష్మ

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. నరసన్నపేట మేజర్ పంచాయతీలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. పట్టణంలో ప్రత్యార్థులకు ముచ్చెమటలు పట్టేలా దాసన్న ఎన్నికల సంగ్రామ.. ప్రచార సమర భేరిని పట్టణ వీధుల్లో మ్రోగిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం పసారువీదిలో ప్రారంభమైన కృష్ణ దాస్ కోడళ్ళు ధర్మాన శ్రావణి, గ్రీష్మ ల ఎన్నికల ప్రచారం పప్పులు వీది, జోగిపేట జంక్షన్, బోడ్డవానిపేట, చిత్రివీది, సంతపేట వీధుల్లో సాగింది. తోడికోడళ్ళు ఒద్దికగా ఒదిగపోతూ ప్రేమ పూర్వకంగా పలకరిస్తూ.మా మామయ్య కృష్ణదాస్ ను ఆశీర్వదించాలని... ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.అభిమానులతో సెల్ఫీలు దిగుతూ వ్యాపారులకు కుశల ప్రశ్నలు వేస్తూ.అవ్వ తాతలకు... ఆరోగ్య క్షేమాన్ని అడుగుతూ... వడివడిగా ప్రచారాన్ని ముందు నడిపిస్తున్నారు. వెంట నడుస్తున్న వందలాది మంది మహిళలు యువకులు పార్టీ శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని తెప్పిస్తున్నారు. మొత్తానికి నరసన్నపేట మేజర్ పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరింత జోష్ ను నింపుతున్నారు . దాసన్న ఎన్నికల ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. కృష్ణ దాస్ కు వేసిన ప్రతి ఓటు ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు పోట్నూరు సాయిప్రసాద్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, మహిళా విభాగం అధ్యక్షురాలు సవర శైలజ, స్థానిక వార్డు సభ్యులు చీపురు నారాయణరావు, వండాన లక్ష్మణరావు, చింతు చిన్నప్పన్న, తమడాన బాలకృష్ణ, ఇట్రాజు రామారావు, ముద్దాడ శిమ్మయ్య, ముద్దాడ అప్పలనాయుడు, ఎంపీటీసీ డేవిడ్, నేతింటి రాజేశ్వరరావు, బంకుపల్లి లోకనాథం శర్మ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ బాబ్జీ, మానెం శివ, కోటిపల్లి శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు నివారణ, జాగ్రత్తలపై అవగాహన అవసరం

అనకాపల్లి కేంద్ర అధికారి బి నరసింగరావు

అనకాపల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అనకాపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి బి నర్సింగరావు తమ సిబ్బందితో అనకాపల్లి జిల్లా ఆసుపత్రి, ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో సిబ్బంది, సిస్టర్స్, డాక్టర్లకు అగ్నిమాపక వారోత్సవములలో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించి వారికి అగ్ని ప్రమాదాలు నివారణ తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియపరచడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ అవినాష్, ఎడ్మిన్ బి చంద్రరావు పాల్గొనడం పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీలపై పటిష్ట నిఘా ఉంచాలి

- అత్యంత పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- పలు అంశాలపై జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర వ్యయ పరిశీలకులు నీనా నిగం

- జిల్లాలో చేపట్టిన చర్యలను పీపీటీ ద్వారా వివరించిన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున

విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆర్థిక లావాదేవీలు, ఖర్చులు, ఇతర వ్యయాలపై పటిష్ట నిఘా ఉంచాలని జిల్లా అధికారులను రాష్ట్ర వ్యయ పరిశీలకులు నీనా నిగం ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆర్థిక లావాదేవీలు, నగదు బట్వాడా, బహుమతులు, ఇతర వస్తువులు తరలింపు, మద్యం రవాణా తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అధికారులు అందరిపట్లా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. విశాఖపట్టణం పార్లమెంట్ వ్యయ పరిశీలకులు రెంగ రాజన్, భీమిలి, తూర్పు, దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు సౌమ్య పాండే జైన్, ఉత్తర, పశ్చిమ, గాజువాక, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు అక్తా జైన్ లతో కలిసి జిల్లాకు విచ్చేసిన ఆమె శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, సీపీ డా.ఎ. రవిశంకర్, ఎంసీసీ నోడల్ అధికారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఇతర విభాగాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొని ఆయా విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన చర్యల గురించి చెప్పారు.

జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం : జిల్లా కలెక్టర్

సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున జిల్లాలో చేపట్టిన చర్యల గురించి అధికారుల బృందానికి వివరించారు. 11 చోట్ల చెక్ పోస్టులు పెట్టామని, విస్తృత తనిఖీలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వస్తు, ధన రూపేణా రూ.4.92 కోట్ల నగదును సీజ్ చేశామని తెలిపారు. మొత్తం 110 రకాల బృందాలు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నాయని, నగదు తరలింపు, మద్యం రవాణాపై నిఘా ఉంచుతున్నాయన్నారు. 24ఐ7 పని చేసేలా కంట్రోల్ రూమ్ నుంచి సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని, అందులో భాగంగా 16 మంది నోడల్ అధికారులను నియమించామని చెప్పారు. 502 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, 1457 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ పెట్టేందుకు ఏర్పాట్లు చేశామని వివరించారు. మొత్తం 892 ప్రాంతాల్లో 1991 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, సంబందిత చర్యలు తీసుకున్నామని అధికారుల బృందానికి తెలియజేశారు. ఏడుగురు ఆర్వోలు, 23 మంది ఏఆర్వోలను అందుబాటులో ఉంచామని చెప్పారు. సీ-విజిల్ ద్వారా 388 వినతులు రాగా 285ని నిర్ణీత సమయంలో పరిష్కరించామని వెల్లడించారు. సంబంధంలేని మరొక 103ని డ్రాప్ చేశామని స్పష్టం చేశారు. సింగిల్ విండో విధానంలో సులభంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఇప్పటి వరకు 223 వినతులు నమోదు కాగా 140కి అనుమతులు జారీ చేశామని చెప్పారు. 68ని తిరస్కరించామని, మరొక 9 ప్రోగ్రస్లో ఉన్నాయని వివరించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన ఘటనల్లో 59 ఎఫ్.ఐ.ఆర్.లు నమోదయ్యాయన్నారు. ఉద్యోగులు, వాలంటీర్లు మొత్తం 68 మందిపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు జిల్లాలో పటిష్ట చర్యలు చేపడుతున్నామని అధికారుల బృందానికి కలెక్టర్ వివరించారు.

నిష్పక్షపాతంగా వ్యవహరించాలి : రాష్ట్ర వ్యయ పరిశీలకులు

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను అధికారులంతా తు.చ. పాటించాలని సూచించారు. ఒకరికొకరు సహకరించుకుంటూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. సమాచార లోపం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలుంటే రాష్ట్ర, జిల్లా స్థాయి ఎన్నికల అధికారులతో సంప్రదింపులు చేసి నివృత్తి చేసుకోవాలన్నారు.

పంతం నెగ్గించుకున్న 'బండారు'

(మొదటి పేజీ తరువాయి)

చెప్పడంతో పుకార్లకు తెరపడింది. ఇదే సమయంలో అనకాపల్లి జిల్లాలోని మాడుగుల నియోజక వర్గానికి అభ్యర్థిగా బండారును ఖరారు చేయాల్సిం దిగా పార్టీలోని పెద్దలు అధిష్టానానికి సూచించడం, అప్పటికే మాడుగుల అభ్యర్థిగా ఖరారైన పైలా ప్రసాద్ కూడా బండారు అయితేనే విజయావకాశాలు మెండుగా ఉంటాయని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న బూడి ముత్యాలనాయుడును ఈ ఎన్నికల్లో ధీటుగా ఎదుర్కోవాలంటే బండారు వంటి సీనియర్, బలమైన నేత వల్లే సాధ్యమన్న నిర్ణయంతో తెలుగుదేశం అధిష్టానం బండారును మాడుగుల అసెంబ్లీ అభ్యర్థిగా చివరకు ఖరారు చేయాల్సి వచ్చింది.

మంత్రి అమర్‌నాథ్ సమక్షంలో

జనసేన నేతల చేరిక

(మొదటి పేజీ తరువాయి)

కాలనీ పెద్దలు మాట్లాడుతూ ఫార్మాసిటి లోని కంపెనీలు స్థానికులకు శాశ్వత ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్డుకున్నారని, మన ప్రభుత్వం తిరిగి వచ్చిన వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని వారు మంత్రి %శ్రీ%ని కోరారు.

గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అమర్నాథ్ మాట్లాడుతూ మరో 20 రోజుల్లో ఎన్నికలు జరుగుతాయి. వాసు మళ్లీ మన పార్టీలోకి రావడం ఆనందంగా వుంది అని అన్నారు. ఇళ్ల పట్టాలు కోర్టు పరిధిలో వున్నాయని తెలిసింది. సర్వే చేయమని అధికారులకు చెప్పానని అమర్నాథ్ తెలియజేశారు. అలాగే ఈ ప్రాంతంలోని అర్హులైన వారికి మన ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో ఉద్యోగాలు ఇచ్చే అంశంపై చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. "మీరు భూములు ఇవ్వడం వలనే ఇంత ఫార్మాసిటీ వచ్చింది. మీ త్యాగాలు మరచిపోను. ఇచ్చిన మాట తప్పను" అని అమర్నాథ్ చెప్పారు. మాట నిలబెట్టుకో పోతే మళ్లీ వచ్చి ఓటు అడగలేను. ఈ ప్రాంతమంతా వై సి పి కి మద్దతు గా నిలుస్తుందని భావిస్తా నని అన్నారు. వాసుకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అమర్నాథ్ హామి ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ,బలిరెడ్డి నాగేశ్వర రావు ,గొలగానీ శ్రీను,మహాలక్ష్మి నాయుడు,మామిడి శ్రీను,సమీరా,పూర్ణానంద శర్మ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పార్లమెంటుకు

ఆరు నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయి. బహుజన సమాజ్ వాదీ పార్టీ నుంచి పెదపెంకి శివప్రసాద్, దళిత బహుజన పార్టీ నుంచి బన్న రమేష్, స్వతంత్ర అభ్యర్థులుగా సొండి కృష్ణ, మొహమ్మద్ గౌస్ ముద్దీన్ ఖాన్, చప్పిడి రాము జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జునను తన ఛాంబర్లో కలిసి ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. నవ భారత నిర్మాణ సేవా పార్టీ నుంచి చింతాడ సూర్యం రెండు సెట్లు నామినేషన్లు సమర్పించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో వారంతా ప్రతిజ్ఞ చేశారు. రెండో రోజు ఉదయం 11.00 నుంచి సాయంత్రం 3.00 గంటల వరకు సాగిన ప్రక్రియలో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పరిశీలించి ఎన్నికల అధికారికి సహకరించారు. అభ్యర్థులంతా భారీ ఎత్తున ఊరేగింపులతో కలెక్టరేట్‌కు చేరుకున్నారు. తాళమేళాలతో జన సందోహంతో ఊరేగింపు చేపట్టారు. అయితే ఈ ఊరేగింపులను కలెక్టరేట్‌కు ఆమడ దూరంలోనే పోలీసులు నిలువరించారు. దీంతో కేవలం అభ్యర్థులు వారికి మద్దత్తు ఇచ్చే వారిని మాత్రమే కలెక్టరేట్‌లోకి అనుమతిచ్చారు. మొదటి రోజుతో పోల్చుకుంటే రెండో రోజు అభ్యర్థుల నామినేషన్లతో పాటు వారికి అనుకూలంతా ఉన్న వారితో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది.

మండు టెండలో సైతం అవంతి ప్రచార జోరు

భీమునిపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: భీమిలి నియోజకవర్గం 3వ వార్డు భరత్ కొట్టు జంక్షన్, రొట్లు వీధి, గెడ్డ వీధి, సి.బి.ఎం.స్కూల్ వీధిలో శుక్రవారం గడప గడపను తట్టి ప్రతీ ఒక్కరిని కలిసి ప్యాన్ గుర్తు పై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అవంతి శ్రీనివాసరావు ప్రచారం సాగించారు. ఎండను సైతం లెక్క చేయకుండా ప్రజలు ఆయనకు నీరాజనాలు పలికారు. మన గుర్తు ప్యాన్ - మన ఓటు అవంతికే అంటూ వార్డు మొత్తం తిరుగుతూ ప్రచారంతో హోరెత్తించారు. 30వ రోజు ఎన్నికల ప్రచారంలో బాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి, జై జగన్, జై అవంతి అంటూ నినాదాలతో వైసిపి శ్రేణులు కార్యకర్తలు ప్రజలు సాదర స్వాగతం పలికారు. అనంతరం అవంతి మాట్లాడుతూ ఈ అయిదు సంవత్సరాలాలో ముఖ్యమంత్రి జగన్ చొరవతో సంక్షేమంతో పాటు, భీమిలీ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు ప్రజలకు వివరించారు. భీమిలీలో ప్రజలు నన్ను రెండు మార్లు అషామాషీగా గెలిపించలేదని నిరంతరం ప్రజలు మద్య ఉండి వారికి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకిత భావంతో పని చేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేసారని, టీ.డి.పి ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతోందని ఈ మైండ్ గేమ్ లో పడటానికి ప్రజలు సిద్ధంగా లేరని జగన్ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు. అలాగే తాను అనకాపల్లి ఎం.పి గా పోటీ చేయడానికి వెళ్తున్నట్లు దుష్ప్రచారం సాగుతోందని దానిని ప్రజలు ఎవరూ నమ్మొద్దు అని, ప్రజలకు మంచి సేవలు అందించడం తన లక్ష్యమని, రెండు

సార్లు ఇదే భీమిలిలో నన్ను గెలిపించారని, రాబోయే ఎన్నికల్లో ప్యాన్ గుర్తు పై ఓటేసి మూడోసారి ముచ్చటగా నన్ను - యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవియంసి 3వ వార్డు వైసిపి నాయకులు మైలపల్లి భారతీ, షణ్ముకరావు, అల్లిపిల్లి నరసింగరావు, వాసుపల్లి కొండబాబు, మైలపల్లి లక్ష్మణరావు, ప్రభాకర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో దేశంలో

అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్

మధురవాడలో ప్రాంతీయ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన గంటా

విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: రాబోయే కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెడతామని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చెప్పారు. మధురవాడ ఎం.వి.వి. సిటి దగ్గర ఏర్పాటు చేసిన ప్రాంతీయ ఎన్నికల కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ 2014- 19 మధ్యలో టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధే ఇప్పటికీ కనిపిస్తోందని, అయిదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పని కూడా చేపట్టలేదని విమర్శించారు. మంత్రిగా భీమిలిలో 3,800 కోట్ల అభివృద్ధి పనులు చేశానని, ఆ అభిమానంతోనే భీమిలి ప్రజలు తనను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో 3 లక్షల 60 వేల మంది ఓటర్లు ఉన్న భీమిలిలో అర్బన్ ఓటర్లే 2 లక్షల 50 వేల మంది ఉన్నారని, ఆ ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని మధురవాడలో ప్రాంతీయ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఎన్నికల తర్వాత వైసీపీ అంతర్ధానమైపోతుందని గంటా శ్రీనివాసరావు చెప్పారు.

ఉమ్మడి ప్రభుత్వంలో అభివృద్ధికి పట్టం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. భవన నిర్మాణ కార్మికులు సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

3 వేల ఇళ్ల పట్టాలకు మోక్షం

అధికారంలోకి రాగానే మధురవాడలో 3 వేల ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్ చేసి పంపిణి చేస్తామని ప్రకటించారు. దీంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 2014- 2019 లో టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఇప్పటికీ కనబడుతుందని, గడిచిన అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వ హయంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా చేపట్టలేదని విమర్శించారు.

రెడ్డి శాంతి సమక్షంలో టీడీపీ నేతల చేరిక

(మొదటి పేజీ తరువాయి)

సమక్షంలో వైసీపీ లో చేరారు. వీరందరూ మాజీ ఎమ్మెల్యే కలమట వర్గం నుండి వీడి రెడ్డి శాంతి సమక్షంలో వైసీపీ లో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ తీర్థం తీసుకొన్న వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రెడ్డి శాంతి లక్ష్యం గా పనిచేస్తామని వారు వెల్లడించారు. ఆమె నాయకత్వం క్రింద పనిచేయాలని నిర్ణయించి వైసీపీ లో చేరినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు వైసీపీ నేత గోగుల వరప్రసాదరావు నాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, బూర్లె శ్రీనివాసరావు, యడ్ల గోవిందరావు గంధవరపు నాగేంద్ర, గండివలస ఆనందరావు, సారిపల్లి తిరుపతి రావు. తదితరులు పాల్గొన్నారు.

అశేషజనం మధ్య

అయ్యన్న నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

వేలాదిమంది స్వచ్ఛందంగా కార్యకర్తలతో ర్యాలీగా తరలివచ్చి ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి హెచ్ వి జైయరామ్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు కార్యకర్తలను ఉద్దేశించి మెయిన్ రోడ్ లో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ప్రచార వాహనంపై నుండి కార్య

పాముల పుష్పశ్రీవాణి నామినేషన్‌కు ర్యాలీ

కురుపాం, ఏప్రిల్ 19 మేజర్‌న్యూస్: కురుపాం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పాముల పుష్పశ్రీవాణి తన నామినేషన్ కు ర్యాలీగా తరలివచ్చారు అనంతరం దేవాలయాల్లో పూజలు అందుకొని జగన్మోహన్ రెడ్డి నినాదాలతో కురుపాం తహసీల్దార్ కార్యాలయం కి వంద మీటర్లు దూరం వరకు ర్యాలీ గా వచ్చి తమ నామినేషన్ పత్రాలను, జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజా రాణి తో కలిసి రిటర్నింగ్ అధికారి వివి రమణ కు అందజేశారు.. అనంతరం తిరిగి ర్యాలీగా వచ్చి కురుపాం రవాడ రోడ్ లో ప్రజలతో మమేకమైనరు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

18 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా

పాయకరావుపేట, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: పాయకరావుపేట మండలం అరట్లకోట గ్రామానికి చెందిన 12 మంది వాలంటీర్లు,గోపాలపట్నం గ్రామానికి చెందిన ఆరుగురు వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు.ఈ మేరకు తమ రాజీనామా పత్రాలను శుక్రవారం ఎంపీడీవో కే.స్వప్నకు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మరలా వై.యస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మరిడమ్మ నగలు దేవాదాయశాఖ అధికారులకు అందజేసిన సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం అర్బన్, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: నర్సీపట్నం శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి నగలకు సంబంధించి అయ్యన్నపాత్రుడు తమ్ముడు సన్యాసి పాత్రులు వద్ద ఉన్న నగలను అమ్మవారి పండగ సందర్భంగా అప్పగించాలని బహిరంగంగా తెలియజేయడంతో వివాదం మొదలైంది నా దగ్గర ఉన్న నగలను ప్రభుత్వానికి అందజేస్తానని చెప్పి నగలను దేవాదాయ శాఖ అధికారులకు అందజేశారు .ఈ నగలను త్వరలో జరగబోయే శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారికి అలంకరించాలని అందరి సమక్షంలో ఆయన నగలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ. వైసిపి పట్టణ పార్టీఅధ్యక్షులు ఏక శివ. దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పలాసలో దేశం పార్టీ డోర్ టు డోర్ కేన్వేసింగ్లో ప్రచారం

పలాస/మందస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ కౌన్సిలింగ్ కార్యక్రమం ప్రచారం. భాగంగా 28వ వార్డు పరిధి, హరీజన వీధి, గొడగలి వీధి,మున్సిపల్ వీధి,ఇంటింటా ప్రచారం చేశారు. చంద్రబాబు హయాంలో లో ఉన్న అనేక పథకాలు తీసిన ఈ వైసిపి ప్రభుత్వం కు తగిన బుద్ధి చెప్పాలని.లిరాష్ట్ర కార్యదర్శిలివజ్జ బాబురావు లోడగల కామేషు, అధ్యక్ష కార్యదర్శులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కేన్వేసింగ్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 28వార్డు మాజీ కౌన్సిలర్ పట్ట శ్రావణి,ఇచార్జ్ పట్ట మల్లేష్,గాలి కృష్ణ,జోగా మల్లీ, టంకల రవిశంకర్,పట్ట రాజారావు,కోరికన శంకర్,తంగుడు హరిశంకర్,అంబటి కృష్ణమూర్తి,కొవ్వూరు సురేష్, రట్టి మనోజ్, బోస్, బేపల సంతోష్,రాజు,కుమార్,వీర్ రాజు, జనసేన అట్టడ వాసు,ధర్మారావు, బీజేపీ పుల నాయుడు,లక్కోజు ధర్మారావు, కొర్రాయి బాలకృష్ణ,నాబిల్లి శ్రీను,కుమ్మరి అత్మరావు,బార్ల కృష్ణారావు,వదరేవు అశోక్,హెమ్మ బెహరా, లక్ష్మి, రమా, స్రవంతి, ప్రశాంతి, తదితరులు పోల్గొన్నారు.

రెండో రోజు పార్లమెంటుకు 6 నామినేషన్లు అసెంబ్లీ స్థానాలకు 33

విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: జిల్లాలో నామినేషన్ల పర్వం ఊపందుకుంది. రెండో రోజు విజయనగరం పార్లమెంటు స్థానానికి 6, అసెంబ్లీ స్థానాలకు 33 నామినేషన్లు దాఖలయ్యాయి. విజయనగరం పార్లమెంటు స్థానానికి టిడిపి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు శుక్రవారం నామినేషన్ వేశారు. ఆయన మొత్తం మూడు సెట్ల నామినేషన్ పత్రాలను, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి అందజేశారు. అదే పార్టీ అభ్యర్థిగా కలిశెట్టి రామలక్ష్మి కూడా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పి.ఆనంద సాగర్ నామినేషన్ వేశారు. అసెంబ్లీ స్థానాలకు సంభందించి విజయనగరం నియోజకవర్గంలో 4, గజపతినగరంలో 8, చీపురుపల్లి లో 3, ఎస్.కోటలో 4, నెల్లిమర్లలో 6, రాజాంలో 2, బొబ్బిలి నియోజకవర్గంలో 6 నామినేషన్లు దాఖలయ్యాయి.

ఉపాధి వేతనదారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

- ఏపీవో మండల గౌరీనాథ్ వెల్లడి
- ఎండల తీవ్రత దృష్ట్యా ఆయా గ్రామాల్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ

గరుగుబిల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఉపాధి హామీపథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారు లకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని మండల ఉపాధి హామీపథకం ఏపీవో మండల గౌరీనాథ్ వెల్లడించారు. ఈ మేరకు గరుగుబిల్లి, రావివలస, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంల వైద్యాధి కారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీకి సంబంధించి ఆయా గ్రామాల ఏ ఎన్ ఎం లకు తెలియజేయాలని కోరడం జరిగింద న్నారు. రోజురోజుకు ఎండల తీవ్రత ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో నీడ నిమిత్తం స్థానికంగా లభ్య మయ్యే వనరులను వినియోగించు కుని చిన్న చిన్న శాలలను ఏర్పాటు చేయాల్సి ఉందని ఇప్పటికే క్షేత్రసహాయకులకు తెలియజేశామ న్నారు. అదేవిధంగా ఉదయం 6గంటల నుంచి పదిన్నర గంటల వరకు సాయంకాలం నాలుగు నుంచి 6 గంటల వరకు ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాల్సి ఉందని ఏపీవో గౌరీనాథ్ పేర్కొన్నారు.

ఎన్నికలు ప్రవర్తన నియమావలి పాటించాలి

- స్థానిక ఎస్ఐ వై అమ్మనరావు వెల్లడి
- వ్యక్తిగత, తగాదాలు, ఘర్షణలకు దూరంగా ఉండాలని హితవు

గరుగుబిల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రవర్తన నియ మావలిని పాటించడంతో పాటు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు కోరారు. మండల పరిధిలోని ఉద్దవోలు, దలాయి వలస, గ్రామాల్లో త్వరలో జరగ నున్న సార్వత్రిక ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై అమ్మన రావు మాట్లాడుతూ ఎటువంటి తగాదాలు, వ్యక్తిగత తగాదాలు, ఘర్షణలకు, దూరంగా ఉండాలని కోరారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తే జరిగే పరిణా మాలు తీవ్రంగా ఉంటాయన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి పోలీస్ స్టేషన్ లు, కోర్టులు చుట్టూ తిరగవద్దని హితవు పలికారు. ఈసమావేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పుష్పశ్రీవాణి నామినేషన్‌కు అధిక సంఖ్యలో తరలి వెళ్ళిన వైసీపీ శ్రేణులు

ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడుల ఆధ్వర్యంలో తరలి వెళ్లిన శ్రేణులు

గరుగుబిల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పాముల పుష్పశ్రీవాణి శుక్రవారం నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈమేరకు కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, కొమరాడ , మండలాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన నాయకులు, కార్యకర్తలు, అభిమానులుతో కలిసి ర్యాలీగా వెళుతూ కురుపాం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పుష్పశ్రీవాణి నామినేషన్ దాఖలు చేశారు. మండలం నుంచి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, మరియు మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు ల ఆధ్వర్యంలో నామినేషన్ కార్య క్రమానికి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. నాగూరు గ్రామం నుంచి సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కురిమి నాయుడు, కేతిరెడ్డి అచ్యుతరావు, అక్కేన వెంకటనాయుడు, బొచ్చ తాతబాబునాయుడుల, ఆధ్వర్యం లో నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. అదేవిధంగా గరుగుబిల్లి నుంచి సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, రౌతు రామినాయుడుల ఆధ్వర్యంలో , పెద్దూరు గ్రామం నుంచి ఉప సర్పంచ్ తెర్లి యల్లం నాయుడు, మర్రాపు శ్రీనివాస రావుల, ఆధ్వర్యంలో, బురదవెంక టాపురం గ్రామం నుంచి సర్పంచ్ బొత్స లక్ష్మి ఆధ్వ ర్యంలో నాయకులు, కార్యకర్తలు, తరలి వెళ్లారు. ఉద్దవోలు గ్రామం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల సురేష్ ఆధ్వ ర్యంలో, గిజబ గ్రామంనుంచి సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, వైసిపి నాయకులు మండల శంకర్రావుల ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. కొంకడివరం గ్రామం నుంచి నల్ల రవికుమార్, ఓలేటి జనార్ధననాయుడు ఆధ్వర్యంలో నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

పెద్దూరు నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు

యల్లమునాయుడు, దామోదర్, శ్రీనుల,ఆధ్వర్యంలో వెళ్లిన నాయకులు, కార్యకర్తలు

గరుగుబిల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దూరు గ్రామం నుంచి శుక్రవారం కురుపాం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పాముల పుష్పశ్రీవాణి నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈమేరకు మండల పరిధిలోని పెద్దూరు గ్రామం నుంచి ఉప సర్పంచ్ తెర్లి యల్లము నాయుడు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు బొబ్బిలి వెంకట దామోదరనాయుడు, బొబ్బిలి పెదబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రాపు శ్రీనువాసరావు, జి తిరుపతిరావు, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ యల్లం నాయుడు మాట్లాడుతూ పాముల పుష్పశ్రీవాణి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.

పలాస నియోజకవర్గంలో వైసిపి దూకుడు

గెలుపు రేస్‌లో వైసీపీ అంటున్న ప్రజానీకం

పలాస/మందస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడు మొదలెట్టింది గతంలో వైసిపి అభివృద్ధి పథకాలు చేసిన సంక్షేమ పథకుల కోసం ప్రజలు ముందుకు దూసుకుపోతూ ప్రజా ఆదరణ పొందుతున్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పలాస ఉద్దానం ముద్దుబిడ్డ సిదిరి అప్పలరాజు నాయకుడికి గ్రామం లో గడపగడపలో బ్రహ్మ రథం పడుతున్నరు వైసిపి అధినేత అంటే కుటుంబంలో ఒక వ్యక్తి అని మీకు నేనున్నాను అంటున్న వైయస్ జగన్ ప్రభుత్వం అని ప్రచారంతో వైసిపి నాయకులు దూసుకుపోతున్నారు. ఏది ఏమైనా 2024 ఎన్నిక్‌ల్లో పలాస నియోజకవర్గం, పలాస లో ఇంటింటి ఎన్నికలు ప్రచారం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తూ జనరంజకమైన పాలనా అందిస్తున్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని తెలియజేస్తూ మళ్ళీ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అవకాశం ఇస్తే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారని, అంచనా రాష్ట్రము సస్య శ్యామలం అవుతుందని, అభివృద్ధి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము దేశం లో ముందు వరుస లో కి తీసుకొస్తారని తెలియ జేస్తూ, ప్రజలంతా మంచి నిర్ణయం చేసి పలాస నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సిదిరి అప్పలరాజు అభ్యర్థిగా 'ఫ్యాన్' గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజానీకం భావిస్తు న్నట్టు సమాచారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే నే నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపుతారని కావున 2024 ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పలాస నియోజవర్గం ఎమ్మెల్యేగా డాక్టర్ అప్పలరాజు కానుకగా ఇవ్వాలని, నియోజవర్గం ప్రజానీకం అంచనా.

మాత, శిశు, ఆరోగ్య వివరాలు పక్కాగా నమోదు కావాలి

- డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ బగాది జగన్నాధరావు వెల్లడి
- పాల్గొన్న డాక్టర్ జగన్మోహనరావు, డాక్టర్ పల్ల శ్రీధర్‌లు

గరుగుబిల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: మాతా, శిశు ఆరోగ్య వివరాలు పక్కాగా నమోదు చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ బగాది జగన్నాథరావు ఆదేశించారు. సీతానగరం, బలిజి పేట మండలాలకు చెందిన ప్రాదమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధి కారులు, వైద్య సిబ్బందికి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈసమావేశంలో డాక్టర్ జగన్నాథ రావు మాట్లాడుతూ గర్భిణీలకు చేపడుతున్న ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు మాతా శిశు సంరక్షణ కార్డుల్లో పూర్తి స్థాయిలో నమోదు చేసి సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, తద్వారా గర్భిణీల ఆరోగ్యాన్ని నిశితంగా పర్య వేక్షణ చేయవచ్చ న్నారు. అసాధారణంగా గుర్తించిన పరీక్షల నివేదికలను బట్టి హైరిస్క్ గర్భిణిలను గుర్తించి, ప్రసవం పూర్తయ్యేవరకు సరైన వైద్యం అందజేస్తూ, పర్యవేక్షణ చేయడం జరుగు తుందన్నారు. వేసవిరీత్యా వడదెబ్బ, డీహైడ్రేషన్ ప్రజల్లో అవగాహన కల్పించి, జాగ్రత్త లు తెలియ జేయాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. జ్వరాలు గుర్తిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాల న్నారు. దీర్ఘకాలిక రోగులు, టిబి వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. ఎఫ్డిపి, ఆరోగ్య సురక్ష, కంటివెలుగు కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరి అధికారి(డిఎంఓ) డాక్టర్ తెర్లి జగన్మోహనరావు , ఎఫ్డిపి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం వినోద్, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ పల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

కరణం రవీంద్ర, బి వి రమణలు ప్రచారం

గరుగుబిల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా అరకు పార్లమెంటు, కురుపాం నియోజకవరం ఎమ్మెల్యే సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గరుగుబిల్లి మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సిపిఎం నాయకులు, కార్యకర్తలు, శుక్రవారం గరుగుబిల్లి మండలంలోని సుంకి, ఖర్డవలస, నాగూరు, లఖ నాపురం ,రావివలస గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. మతోన్మాద బిజెపిని, బిజెపిని బలపరిచే పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు , బి వి రమణ కరణం రవీంద్ర, బి సురేష్, ప్రకాష్, నీలయ్య, ఏ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్ మినీటీవీ ప్రాంతీయ ప్రేక్షకుల కోసం 200 పైగా పాపులర్ డబ్బింగ్ షోలు

సినిమాలతో తమిళ, తెలుగు భాషల కంటెంట్‌లోకి ప్రవేశం

విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: తన భిన్నత్వము మరియు ఒరిజినల్ మరియు డబ్డ్ కంటెట్ యొక్క గొప్ప ఎంపికలను పేరుగాంచిన అమెజాన్ యొక్క ఉచిత వీడియో ప్రసార సర్వీస్ అమెజాన్ మినీటీవి, ఇప్పుడు తన తాజా ప్రకటనతో మరింత ఎక్కువ ప్రేక్షకులకు ఆసక్తికరమైన వార్తను అందించుటకు సిద్ధం అవుతోంది. తన వ్యాప్తిని విస్తరిస్తూ, ఈ ప్రసార సేవ తమిళ, తెలుగు భాషలలోకి డబ్ చేయబడిన సుమారు 200 పైగా షోలు, చిత్రాల ప్రత్యేకమైన బొకేను ప్రారంభించింది. డబ్ చేయబడిన టైటిల్స్ యొక్క ఆసక్తికరమైన లైన్-అప్ లో మార్మ్యూ మరియు హంటర్-టోటేగా నహి తోడేగా, ఫిజిక్స్ వాలా, యాక్షన్-ప్యాక్డ్ దేశభక్తి సీరీస్ రక్షక్ - ఇండియాస్ బ్రేవ్స్, ఒక యువ రొమాన్స్ సీరీస్ హైవే లవ్ వంటి మినీటీవి యొక్క ఫ్యాన్-ప్రియమైన హిందీ ఒరిజినల్స్ ఉన్నాయి. వీటికి తోడు ప్రేక్షకులు ట్విలైట్, నౌ యూ సీ మి, హంగర్ గేమ్స్ సీరీస్, ది స్టెప్ అప్ ఫ్రాంచైస్, రెడ్ మరియు మరెన్నో టైమ్?లెస్ క్లాసిక్స్ తో సహా తమిళ మరియు తెలుగులోకి డబ్ చేయబడిన హాలీవుడ్ బ్లాక్?బస్టర్ చిత్రాలను ఆనందించవచ్చు. సంపూర్ణ కంటెంట్ అందించే ప్రయత్నములో, ఈ సర్వీస్ వినియోగదారులకు తమిళ మరియు తెలుగు భాషలలోకి డబ్ చేయబడిన కొరియన్, టర్కిష్ మరియు మాండరిన్ షోలు కూడా అందిస్తుంది. అమోఘ్ దుసాద్, హెడ్ ఆఫ్ కంటెంట్, అమెజాన్ మినీటీవి తన అభిప్రాయాలను ఈ విధంగా పంచుకున్నారు, "అమెజాన్ మినీటీవి వద్ద ప్రేక్షకులకు ఒక వ్యక్తిగతీకరించిన మరియు లీనమయ్యే అనుభవాన్ని అందించడం మా లక్ష్యం. మేము మా ప్రేక్షకుల భిన్నమైన ఎంపికలను నెరవేర్చడము మరియు ప్రతి ఒక్కరు తమకు ఇష్టమైన షోలు మరియు చిత్రాలను తాము కోరుకున్న భాషలో ఆనందిస్తారని నిర్ధారించడము మా ఉద్దేశము. ప్రేక్షకులు భిన్నమైన జోనర్స్ లో మా విస్తరించే ఒరిజినల్ మరియు డబ్డ్ కంటెంట్ యొక్క లైబ్రరీలో నిమగ్నం అవుతారని మేము నమ్మకంగా ఉన్నాము." వినియోగదారులు మినీటీవి పై ఆనందించగలిగే భాషలలో ప్రముఖ షోలు మరియు చిత్రాలను విస్తరిస్తున్నందుకు, తద్వారా తమ ప్రసార అనుభవాన్ని మరింత పెంచుతున్నందుకు మేమెంతో సంతోషిస్తున్నాము. ఈ ప్రయత్నము ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది మరియు మా ప్రాంతీయ ప్రేక్షకుల ప్రాధాన్యతలను నెరవేర్చాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అలాగే ఈ ముందడుగు కొత్త ప్రకటనదారులతో కలిగి పనిచేయుటకు, భాగస్వామ్యాలను ఏర్పరచుకోవటానికి ఎదురుచూచు టకు మాకు అవకాశం కలిగిస్తుంది.", అని అరుణ దర్యానాని, డైరెక్టర్ మరియు బిజినెస్ హెడ్, అమెజాన్ మినీటీవి అన్నారు. ప్రాంతీయ భాషలలోకి డబ్ చేయబడిన షోలు అమెజాన్ యొక్క షాపింగ్ యాప్, ప్రైమ్ వీడియో, ఫైర్ టీవి, స్మార్ట్ టీవీలలో ప్రత్యేకంగా అమెజాన్ మినీటీవి పై ఉచితంగా ప్రసారం అవుతాయి లేదా ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుంకరి సతీష్ నామినేషన్ దాఖలు

విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: విజయనగరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా సుంకరి సతీష్ కుమార్ శుక్రవారం నామినేషన్ వేయడం జరిగింది.నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లబత్తుల కార్తీక్ కి ఇవ్వడం జరిగింది.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు.ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. పేదలు, కష్ట జీవులకు న్యాయం చేసే,అండగా ఉండే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

వెళ్ళిన వారంతా మళ్లీ తిరిగి వచ్చేస్తున్నారు

- సుబ్రహ్మణ్యంపురం పంచాయతీలో 200 కుటుంబాలు వైసీపీలో చేరిక
- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానం

జలుమూరు, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఎవరైనా. గెలుపు గుర్రాలమీదే స్వారీ చేయాలనుకుంటారు గానీ కనుచూపులో కనబడుతున్న ఓటమి అంచుల్లో ఉన్న గుర్రాల మీద స్వారీ చేయాలని ఎవ్వరు అనుకోరు ఇదే జరిగింది జలుమూరు మండలం సుబ్రహ్మణ్యంపురం పంచాయతీ విషయంలో.మేము అధికారంలోకి వచ్చాక మీ పంచాయతీకి అంతా చేసేస్తాం. అంటూ .బూటకపు హామీలు ఇచ్చి ఉప సర్పంచ్, 3 వార్డు సభ్యులతో పాటు 200 మంది కుటుంబాలను తెలుగు దేశం పార్టీ నాయకులు ఎర వేసి.టిడిపిలో కలుపుకున్నారు. ఈ విషయాన్ని టిడిపి సోషల్ మీడియాలో వాపుని బలుపుగా పెద్ద ప్రచార చేసి ఆర్భాటం చేసారు. సరిగ్గా వారం రోజులు తిరగక ముందే.అసలు విషయం తెలుసుకున్నారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని.మళ్లీ నరసన్నపేటలో జెండా పాతేది. ధర్మాన కృష్ణదాసేనని తెలుసుకొని. మళ్ళీ మనం పంచాయతీ సమస్యలు పరిష్కరించగల సమర్ధత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఉందని తెలుసుకుని. శుక్రవారం మూకుమ్మడిగా వెళ్ళనవారంతా. సుబ్రహ్మణ్యపురంలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఉప సర్పంచ్, ముగ్గురు వార్డ్ మెంబర్లు, 250 కుటుంబాల వారందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కెప్పి మళ్లీ పార్టీలోకి సాగర్ పూర్వకంగా ఆహ్వానించారు.ఇప్పటికే సుబ్రమణ్యం పురం పంచాయతీ ని అభివృద్ధి చేసామని. పంచాయతీలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక సర్పంచ్ కూన రమణ..అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గ రామకృష్ణ, పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, పిఎ సిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు పాగోటి రాజప్పలనాయుడు, జిల్లా పార్టీ మహిళా విభాగం కార్యదర్శి గురువిల్లి రమణి, యువజన విభాగం అధ్యక్షుడు జుత్తు నేతాజీ, కోన దాము, దాము మన్మధరావు, తర్ర జీవరత్నం, మన్మధ, యువ నాయకులు బగ్గ గౌతమ్ తో పాటు సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ రాజులమ్మ తల్లి ఆలయం ప్రతిష్టా

బాడంగి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: మండలంలోని ఎరుకులపాకలు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ రాజులమ్మ తల్లి ఆలయ ప్రతిష్టా మహోత్సవాలు గత రెండు రోజుల నుండి టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు శుక్రవారం ఈ ఆలయం ప్రతిష్టా మహోత్సవాలు కార్యక్రమమునకు బొబ్బిలి నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన పాల్గొన్నారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా భక్తి భావం పెంపొందించు కోవాల ని అన్నారు ప్రజలంతా సుఖ సంతోషాలతో సిరిసంపదలతో ఆరోగ్యంగా ఉండేటట్లు కరుణించాలని శ్రీశ్రీశ్రీ రాజులమ్మ తల్లి ని తను ప్రార్థించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా భారీ అన్న దాసం కార్యక్రమమును నిర్వహించారు ఈ కార్య క్రమంలో వారితో పాటు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవి బాబు కార్య దర్శి ఎల్ సత్యం వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ సర్పంచ్లు టి చిరంజీవరావు ఎం సత్యనారాయణ పాలవలస పార్వతి కుటుంబ సభ్యులుఆలయ ధర్మకర్త దాసరి అంజి దంపతులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయం ప్రారంభం

చీపురుపల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు శుక్రవారం ప్రారంభించారు. మండలంలో అన్ని గ్రామాల కార్యకర్తలకు, పార్టీ నాయకులకు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యాలయం అందుబాటులో ఉంటూ అండగా ఉంటుందని కళా వెంకటరావు అన్నారు. పార్టీ కార్యక్రమాలు ఇక్కడినుంచి విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కామునాయుడు, గవిడి నాగరాజు, ఇప్పిలి నీలకంఠం, వి శ్రీనివాసరావు, ఎస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి

బాడంగి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఎంతో అనుభవం గల టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తో నే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని కావున ఎన్ డి ఏ కూటమికి మద్దతు గా ప్రజలంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబునాయుడును మరలా ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు శుక్రవారం బేబీ నాయనా, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మూ నాయుడులు కలిసి పిన పింకీ, జీకేఆర్ పురం, ఆకులు కట్ట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో మన పిల్లలందరికీ బంగారు భవిష్యత్తు యువతకు ఉద్యోగాలు మహిళలందరికీ ఉజ్వల భవిష్యత్తు చంద్రబాబు నాయుడు అనుభవంతో రాష్ట్రంలో భారీ పరిశ్రమలు రావడం జరుగుతుంది అని కావునా ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవిబాబు కార్యదర్శి ఎల్ సత్యం వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ టీ చిరంజీవి రావు టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లోకం మాధవి నామినేషన్‌కు తరలిన కుమిలి తెదేపా శ్రేణులు

ముత్యాల రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా తరలిన వాహన శ్రేణులు

పూసపాటిరేగ, ఏప్రిల్ 19 మేజర్‌న్యూస్: జనసేన, తెదేపా, భాజపా కూటమి నెల్లిమర్ల నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థిని లోకం మాధవి నామినేషన్ శుక్రవారం వేయడంతో అందుకు మద్దతుగా సుమిలి పంచాయతీ నుంచి తెదేపా శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఏఎంసీ మాజీ చైర్మన్ దల్లి ముత్యాల రెడ్డి ఆధ్వర్యంలో కుమిలి పంచాయతీతో పాటు బత్తివలస పంచాయతీకి చెందిన 30 ఆటోలు, 100 ఆటోలతో 600కు 600 పైగా జనాలు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, యువ నాయకుడు గౌతమ్ రెడ్డి సారధ్యంలో వాహనాలలో కుములి నుంచి బయలుదేరి దన్నానపేట, రామతీర్థం, కొత్తపేట మీదగా నెల్లిమర్ల తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి జనసేన, తెదేపా, భాజపా కూటమి

అభ్యర్థిని లోకం మాధవి విజయాన్ని కాంకిస్తూ మద్దతు పలికారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో నాయకులు రామిశెట్టి వెంకటరావు, కొండపల్లి లక్ష్మణరావు, వడ్డాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ గౌరవం కాపాడుకోవడం కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

- మాజీ ఎమ్మెల్యే మీసాల గీత
- స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఆత్మ గౌరవం కాపాడుకోవడం కోసం స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే ఎన్నక కోసం నామినేషన్ వేయడం జరిగిందనీ మాజీ ఎమ్మెల్యే,టిడిపి రెబల్ అభ్యర్థి మీసాల గీత అన్నారు. శుక్రవారం ఆమె స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నా స్వార్థం కోసం నేను పోటీ చేయడం లేదన్నారు. వెనుకబడిన కులాల ఆత్మ గౌరవం కాపాడుకోవడం కోసం పోటీ చేయడం జరుగుతుందన్నారు. 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా ఉన్న నేను నగరాభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. మరలా నియోజవర్గ ప్రజలు ఆశీర్వదించి,అభిమానించి అత్యధికంగా ఓట్లు వేసి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు మరింత కష్ట పడి పనిచేస్తానన్నారు. నాతో మీరు మీతో నేను అన్నా చందంగా ఉంటానన్నారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక ఓట్లు నాకు వేసి గెలిపించాలని,గుర్తు వచ్చిన తర్వాత నియోజకవర్గ ప్రజలకు తెలియచేస్తానన్నారు. ఆమె వెంట మాజీ కౌన్సిలర్ పెనుమజ్జి విజయలక్ష్మి, అనుచరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్యాయాలు అక్రమాలు పెరిగాయి

చీపురుపల్లి నియోజకవర్గం ఎన్డీఏ, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కిమిడి కళావెంకటరావు అన్నారు

గుర్ల, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: మండలంలోశుక్రవారం చిన్న నాంగళ్ళ వలస తాటిపూడి గొలగము రాగోలు పెదనాగల వలస గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమంలో నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు లో అక్రమాలు అన్యాయాలు పెరిగిపోయమన్నారు రైతులు సమస్యలు పట్టించుకోలేదు అన్నారు వైసీపీ ప్రభుత్వం తోటపల్లి కాలువలు నిర్వహణకు 3కోట్లు రూపాయిలు ఖర్చు చేయక పోవడం తో రైతులు సుమారు 5వందల కోట్లు రూపాయిలు నష్టపోయరని అన్నారు. ఎమ్మెల్యే గా గెలిపించండి చీపురుపల్లి నియోజకవర్గ న్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఎవ్వరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. విజయనగరం జిల్లా లో టిడిపి జెండా రెపరిపలాడలన్నారు. పాదయాత్రలో ముద్దులు పెట్టి పరిపాలనలో ప్రజలపై గుద్దులు గుద్దు తున్న జగన్ ప్రభుత్వం దుర్మార్గాలకు అంతులేదన్నారు. కరెంటు చార్జీలు ,నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలు పై పెనుభారం మోపరన్నారు.రానున్న రాన్నిక్షల లో సైకిల్ గుర్తు పై ఓటువేసి తనను ఎమ్మెల్యే గా గెలిపించాలన్నారు. మన రాష్ట్రం లో ఇసుక మనకు దొరకదు.మన ఇసుక బెంగుళూరు లో దొరుకుతుంది. మద్యం రేట్లు

పెంచి,నాసిరకం మద్యం అమ్మి మందు బాబుల ను నిలువునా దోచుకుంటున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అప్పుపల అప్పారావు గా తయారైనరన్నారు. తల్లిని చెల్లిని చూడని జగన్ ప్రజల బాగోగులు ఏమిచూస్తాడాని,విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రం లో ఎన్డీఏ కూటమి 150 స్థానాలు గెలుచుకుంటుందన్నారు చంద్ర బాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసే బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ విప్ గద్దె బాబు రావు, పార్టీ నాయకులు రామ్ మల్లిక్ నాయుడు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు వెన్ని సన్యాసినాయుడు కిరణ్ కుమారు చనమల మహేశ్వర రావు విమల రాణి దాసరి శివప్రసాద్.నాగులపల్లి నారాయణరావు పి అప్పలనాయుడు సూర్యనారాయణ గొర్లె రామనాయుడు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా శంభంగి నామినేషన్ దాఖలు

బొబ్బిలి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: బొబ్బిలి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శంభంగి వెంకట చిన అప్పలనాయుడు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ మేరకు ఆయన గ్రోత్ సెంటర్ లో గల ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో సాయిశ్రీ కి వైఎస్సార్ సిపి అభ్యర్థిగా శంభంగి నామినేషన్ పత్రాలను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే తనయుడు శంభంగి శ్రీకాంత్ కూడా నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, బొత్స కాశి నాయుడు, బాడంగి జెడ్పీటీసీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందివ్వాలి

బాడంగి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బొబ్బిలి డివిజన్ ఉప విద్యా శాఖాధికారి మోహనరావు శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు ఈ పరిశీలనలో విద్యార్థుల తరగతులకు వెళ్లి విద్యార్థులచే చదివించటం, రాయించటం,ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టడం చేసారు అనంతరం మధ్యాహ్నభోజనం పరిశీలించి మెనూ ప్రకారం రుచికరమైన భోజనం విద్యార్థులకు పెట్టాలని ఎండిఎం ఎజెన్సీ కి సూచనలు చేసారు. ఉపాధ్యాయులందరూ ఐఎఫ్పిలను వాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందివ్వటంలో శ్రమించాలని కోరారు ఈ పరిశీలనలో అతనివెంట మండల విద్యాశాఖధికారి ఎం. రాజేశ్వరి, హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

కడుపు నొప్పికి తాళలేక యువకుడి ఆత్మహత్య

బాడంగి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: మండలం లోని ఆనవరం గ్రామానికి చెందిన తూముల విజయ్ కుమార్,(23) గత 3 సంవత్సరాలనుండి కడుపు నొప్పితో బాధపడుతూ పార్వతీపురంలో డాక్టర్ రామ్మోహనరావు వద్ద చికిత్స పొందుతూన్న ప్పటికి నయం కాకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది గురువారం ఉదయం 8 గంటలకు ఆనవరం గ్రామ సమీపంలో గల అరటి తోటలో పురుగులమందు తాగగా, ఆవిషయం తెలిసిన మృతుడి అన్నయ్య, స్నేహితుడు వెంటనే బొబ్బిలి గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించి, తరువాత మెరుగైన చికిత్స కొరకు విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 10.07 గంటలకు మృతి చెందినట్లు మృతుడి తండ్రి అయిన తూముల కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సైఆర్. జయంతి, బాడంగి పి ఎస్ వారి పర్యవేక్షణలో హెడ్ కానిస్టేబుల్ టి. ఉమామహేశ్వరరావు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నారాయణ పాఠశాలలో చిన్నారుల
గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

ఈ-కిడ్స్ విబాగంలో గ్రాడ్యుయేషన్ డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు

ఎస్.కోట, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: కార్యక్రమంలో ముందుగా రీజనల్ ఇంచార్జ్ రాజేష్ కుమార్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కో-ఆర్డినేటర్ గ్రేషి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు నైతిక విలువలు అందిస్తున్న పాఠశాల, మా పాఠశాల కావటం గర్వంగా ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రీజనల్ ఇన్ చార్జ్ రాజేష్ కుమార్, పాఠశాల ఏ.జి.యం శ్రీనివాస్, ఈ-కిడ్స్ కో-ఆర్డినేటర్ గ్రేషి, ఈ-ఛాంప్స్ కో-ఆర్డినేటర్ నాజినీ, ఈ-ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ ఏ.యన్.ఆర్.లక్ష్మీ, ఈ-కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ రోజా, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాబలంతోనే ముందుకు

స్వతంత్ర అభ్యర్థిగా ఉదయభాను నామినేషన్ దాఖలు

పార్వతిపురం రూరల్, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రెండు బలమైన రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ తనపై ప్రజలకు ఉన్న విశ్వాసం... వారు తనపై చూపిన ప్రేమాభిమానాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానని గర్భాపు ఉదయభాను అన్నారు. శుక్రవారం పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వతంత్రంగా గర్భాపు ఉదయభాను పట్టణంలో తన అనుచర వర్గం, అభిమానులు, కుటుంబీకులు స్నేహితులు , ప్రజలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్ఓకి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గతంలో వ్యవసాయ శాఖలో ఉన్నతమైన ఉద్యోగంలో ఉన్నప్పటికీ ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో ఉద్యోగ వదిలి ప్రజాక్షేత్రంలోకి వచ్చానని, అయితే కొన్ని రాజకీయ పరిణామాలతో తనకు అన్యాయం జరగడంతో ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి స్వతంత్రంగా ప్రజల మధ్య ఉన్నానన్నారు. ఎప్పటినుంచో ప్రజలతో కలిసిమెలిసి తిరుగుతూ నియోజకవర్గంలోని ప్రతి సమస్యను తెలుసుకున్నానని, ఇందులో ప్రధానంగా తాగునీరు సమస్యతో పాటు సాగునీరు ,నిరుద్యోగ సమస్యను తనకు ప్రజలు అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .అలాగే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీను తెరిపించేందుకు తన సాయి శక్తుల కృషి చేస్తానని ఉదయభాను అన్నారు. ఏదేమైనా రాష్ట్రంలో అధికార వైసీపీ, ప్రతిపక్షంలో ఉమ్మడి అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్టు ఉన్న ఇతరుణంలో ఏ ఒక్కరి అండదండ లేకపోయినా తాను ప్రజలకు చేసిన మేలును నమ్ముకుని ఎమ్మెల్యేగా ఉదయభాను నామినేషన్ దాఖలు చేయడం ప్రస్తుతం పట్టణంలో తోపాటు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంసంగా మారింది .గెలుపోటములు పక్కన పెడితే ధైర్యంగా అధికార, ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు ఉదయభాను నడుం బెగించడం పలువురులను ఆదర్శంగా నిలుస్తున్నారనే చెప్పాలి.

షాడో వ్యయ రిజిస్టరు పక్కాగా నిర్వహించాలి

పార్వతీపురం, ఏప్రిల్ 19 మేజర్‌న్యూస్: షాడో వ్యయ రిజిస్టరు పక్కాగా నిర్వహించాలని అరకు పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులుగా గుర్ కరణ్ సింగ్ అన్నారు. సహాయ వ్యయ పరిశీలకులతో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో శుక్రవారం వ్యయ నమోదుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారంలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలపై దృష్టి సారించాలని అందులో జరిగే కాఫీ, టీ, తాగు నీరు వంటి అంశాలతో సహా వాహనాల వినియోగం తదితర ప్రతి వ్యయాన్ని పరిశీలించాలని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడా ఎటువంటి అశ్రద్ధ చేయరాదని ఆయన ఆదేశించారు. సహాయ వ్యయ పరిశీలకులు చక్కగా పని చేసి ఎన్నికలు అనే గొప్ప పనికి గౌరవం తీసుకురావాలని కోరారు. అనుమతులు పొందిన వాహనాల వివరాలు నోడల్ అధికారి వద్ద ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వ్యయ నమోదులో పాటిస్తున్న విధానాలను సహాయ వ్యయ పరిశీలకులను

అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మరియు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోబిక, వ్యయ విభాగం నోడల్ అధికారి మరియు జిల్లా సహకార అధికారి పి శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా పాముల పుష్ప శ్రీవాణి నామినేషన్

- అడుగడుగునా జన నీరాజనం ప్రజల బ్రహ్మరథం
- భర్త పరీక్షిత్ రాజు, ఎంపీ అభ్యర్థి తనుజారాణి సమక్షంలో

పార్వతీపురం, ఏప్రిల్ 19 మేజర్‌న్యూస్: మన్యం జిల్లాలోని కురుపాం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆ పార్టీ అభ్యర్థి పాముల పుష్ప శ్రీవాణి తన నామినేషన్ పత్రాలను శుక్రవారం ఉదయం రిటర్నింగ్ అధికారి ఆర్డీవో పాలకొండ వివి రమణకు ఉదయం మూహర్తకాలం ప్రకారం సమర్పించారు. గారాల పట్టి చేతుల మీదుగా నామ పత్రాలను ఆర్వకు అందజేయడంతోనే విజయకేతనం ఎగరేవేసిన ఆనందాన్ని అభ్యర్థి ముఖంలో స్పష్టంగా కనిపించినట్లు అయ్యింది. ఉదయం తన నివాసం చేల మేరకు నుండి భర్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మన్యం జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు తో కలిసి అరకు ఎంపీ అభ్యర్థిని గుమ్మ తనుజరాణి వెంట రాగా ముందుగా నామినేషన్ పత్రాలకు కోటలో దుర్గమ్మ తల్లి ఆలయంలో పూజలు జరిపి అనంతరం నియోజకవర్గ నలుమూలల నుండి కదిలి వచ్చిన నాయకులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు భారీ ఊరేగింపుగా ర్యాలీని చేపట్టి కురుపాం తాసిల్దార్ కార్యాలయంలో అత్యంత ఆనంద సమయాన చేరుకొని ఒక సెట్ నామినేషన్

పత్రాలను అందజేశారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ తన విజయానికి చేదోడు వాదోడుగా ఉంటామని మద్దతు తెలుపుతూ చేయి చేయి కలుపుతూ ముందుకు వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఇదే ఉత్సాహంతో ఎన్నికల వరకు ముందుండి తన విజయానికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులతో పాటు ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన పీడిక రాజన్న దొర

పార్వతీపురం, ఏప్రిల్ 19 మేజర్‌న్యూస్: మన్యం జిల్లా పరిధిలోని సాలూరు నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీడిక రాజన్న దొర తన నామినేషన్ పత్రాలను ముహూర్త బలం ప్రకారం శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఐటిడిఎపిఓ శ్రీ విష్ణు చరణ్ కు అందజేశారు. తన నివాసం నుండి కొద్దిమంది పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు వెంటరాగా ముహూర్తం మేరకు ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. మరోసారి నిర్ణయించిన తేదీన పెద్ద సంఖ్యలో నియోజకవర్గ నుండి

నాయకులు కార్యకర్తలు, వెంటరాగా భారీ ర్యాలీ చేపట్టి అట్టహాసంగా నామినేషన్ పత్రాలను దక్కలుపరచునున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

సాలూరు టిడిపి అభ్యర్థిగా గుమ్మడి సంధ్యారాణి నామినేషన్

సాలూరు, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: సాలూరు నియోజకవర్గం కూటమి తరపున తెలుగుదేశం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న గుమ్మడి సంధ్యారాణి తన నామినేషన్ పత్రాలను శుక్రవారం రిటర్నింగ్ అధికారి ఐటిడిఏపిఓ సి. విష్ణు చరణ్ కు అందజేశారు. ముహూర్త సమయానికి నాయకులు కార్యకర్తలు వెంటనే నామినేషన్ పత్రాలను దఖలు పరిచారు. సందర్భంగా ఆమె అనంతరం మాట్లాడుతూ తనపై అభిమానంతో వెంట వచ్చిన కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ రానున్న ఎన్నికల్లో పాల్గొన్న నియోజకవర్గం నుండి తన అభ్యర్థులకు మద్దతు పలికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

అరకు ఎంపీ స్థానానికి
4గురు అభ్యర్థుల నామినేషన్

పార్వతీపురం, ఏప్రిల్ 19 మేజర్‌న్యూస్: అరకు పార్లమెంట్ (ఎస్టి) నియోజకవర్గానికి సంబంధించి శుక్రవారం నాడు నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గుమ్మ తనుజారాణి, సిపిఎం పార్టీ తరపున అప్పల నరస, స్వతంత్ర అభ్యర్థులుగా నిమ్మక జయరాజు, పాలక రంజిత్ కుమార్ లు వారి వారి ముహూర్త సమయాలకు ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు.

17వ సూర్య
శ్రీకాకుళం

కలమట వెంకట రమణ 24న నామినేషన్

కొత్తూరు, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: దేశం పార్టీ తిరుగుబాటు నేత మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ ఈ 24 న పదకొండు ఇండి పెండెంట్ గా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన క్యాంపు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. నాటి కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు అభిమానులు, నేతలు పెద్ద సంఖ్య లో హాజరు కావాలని కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు.

జిల్లా ఎన్నికల అధికారిని కలసిన
ఎన్నికల పరిశీలకులు

శ్రీకాకుళం, ఏప్రిల్ 19 మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల సందర్భంగా జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు కోమల్ జిత్ మీనా, శరవణ కుమార్ లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. వారికి పుష్ప గుచ్చాలు అందించి కలెక్టర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ తీరుతెన్నుల గురించి కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ కై చేపడుతున్న కార్యకలాపాల గురించి తెలియజేశారు.

స్ట్రాంగ్ రూమ్‌కు చేరుకున్న ఈవీఎంలు

నరసన్నపేట, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో వివిధ రాజకీయ పక్షాల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు, ఓటమిలను నిర్ణయించి, అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చి , ఓటర్ అభిప్రాయాన్ని నిక్షిప్తం చేసి ఐదేళ్లు అధికారాన్ని కట్టబెట్టే ఈవీఎం నరసన్నపేట నియోజకవర్గ ముఖ్య కేంద్రం చేరుకున్నాయి. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఈవీఎం లను (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్ట్రాంగ్ రూములో వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధుల సమక్షంలో వీటిని ఎన్నికల అధికారులు భద్రపరిచారు.

వైఎస్ఆర్సీపీ ఎంపీ అభ్యర్థిగా
పేరాడ తిలక్ నామినేషన్

శ్రీకాకుళం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు 2024 కి సంబంధించి శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ నామినేషన్ పత్రాలు అందించిన వైఎస్ఆర్సిపి లోక్ సభ అభ్యర్థి పేరాడ తిలక్.ఈ నామినేషన్ కార్యక్రమంలో జిల్లా మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సిదిరి అప్పలరాజు, స్పీకర్ తమ్మినేని సీతారాం, వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ఇచ్ఛాపురం వైఎస్సార్సీపీ అభ్యర్థి పిరియా విజయ, టెక్కలి వైయస్సార్సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, పాల్గొన్నారు.

శివంగి సింపుల్‌గా నామినేషన్

బలపరిచిన వ్యక్తులతో నామపత్రం

పలాస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస తెదేపా, జనసేన, భాజపా కూటమి అభ్యర్థిగా గౌతు శిరీష పలాస తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. నామినేషన్ వేసిన రోజే అభ్యర్థి బల ప్రదర్శనను చూపించాలని, ప్రత్యర్థుల గుండెల్లో రైలు పరిగెత్తే విధంగా జనాలను నామినేషన్ కేంద్రం వద్దకు తీసుకురావడం పరిపాటిగా మారిన ఈ రోజుల్లో పలాస నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గౌత శిరీష నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. ఎటువంటి ఆర్భాటాలు లేకుండా సింపుల్ గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస లో ఈసారి తప్పకుండా తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని గౌతు శిరీష ఉద్ఘాటించారు. అన్యాయాలపై అక్రమాలపై ఆక్రమణలపై పలాస ప్రజల తీర్పు స్పష్టంగా ఉండబోతుందని, ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని శిరీష స్పష్టం చేశారు. తొలుత తెదేపా కార్యాలయంలో సర్వ మత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యకర్తలు, నేతలు ఇంటివద్ద ఆశీర్వదించారు. అనంతరం తెదేపా కార్యాలయం నుంచి బలపరిచిన వ్యక్తులతో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.

తొలగిన అనిచ్చితి.. శంకర్ గెలుపుకు సహకరిస్తాం

- శ్రీకాకుళంలో మారిన సమీకరణలు
- ఎంపీ,కూన, చొరవతో మెట్టు దిగిన గుండ వర్గం

శ్రీకాకుళం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న అనిచ్చితితోలిగింది. శంకర్ గెలుపుకు సహకరిస్తామంటూ గుండ లక్ష్మీవర్గము హామీ ఇచ్చింది. గత కొన్ని రోజులుగా నియోజకవర్గ కేంద్రంలో నిస్తేజం అలుముకున్న తెలుగుదేశం పార్టీ క్యాడర్లో అపోహలు తొలగించి గొండు శంకర్ తో కలిసి పని చేసేందుకు కలిసి వచ్చే విధంగా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించి రెండు వర్గాలకు చెందిన నాయకులను పార్టీ కార్యాలయంలో ఏకాంతంగా కూర్చోబెట్టి దిశా నిర్దేశాలు చేసి పార్టీ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇప్పుడున్న డివిజన్ ఇంచార్జ్ పదవులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరికీ ఆమోదయోగ్యంగా వ్యక్తిగత ఇమేజ్ కి డ్యామేజ్ లేకుండా చూసుకునే బాధ్యత నెత్తికెత్తుకుని శంకర్ తో కలిసి పని చేయాలని ఎంపీ రామ్మోహన్ నాయుడు కూన రవికుమార్. కలిసి పని చేసేందుకు గుండవర్గీయులు కూడా ఆమోదం తెలపడంతో కదా సుఖాంతం అయింది. ఇంతవరకు సహకరించము అని బిస్మించుకు కూర్చున్న గుండవర్గం నాయకులు కార్యకర్తలు శంకర్ తో కలిసి పని చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో తెలుగుదేశం గెలుపు నల్లేరుపై నడకే అని అభిప్రాయం కార్యకర్తలు నాయకుల్లో వ్యక్తం అవుతుంది.

కొత్తూరు మండలంలో కలమట వర్గానికి షాక్, మామిడికి మద్దతు

కొత్తూరు, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో ఎదురు లేని కలమట రాజకీయానికి పెద్ద దెబ్బ తగిలింది. మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ టిక్కెట్ ఇవ్వడానికి పార్టీ అధిష్టానం నిరాకరించడం తో కలమట రాజకీయ కోటకు బీటలు వారింది. మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పార్టీ పై తిరుగుబాటు బావుట ఎగురావేశారు.ఆయన ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని ప్రకటించిన తర్వాత గత నాలుగు దశాబ్దాల నుండి రాజకీయంగా ఆయన వెంట నడుస్తున్న నేతలంతా దేశం అభ్యర్థి మామిడి గోవిందరావు మద్దత్తు ఇచ్చేందుకు క్యూ కడుతున్నారు. ఇప్పటి కే మామిడి కి టిక్కెట్ ప్రకటించాగానే మండల మాజీ అధ్యక్షులు మాతల గాంధీ, వసప గ్రామానికి చెందిన లాయర్ సుధాకర్ , సర్పంచ్ నాగల్ల అప్పన్న, నివగాం నీలం నాయుడు, మాజీ యంపిటిసి నీలం నాయుడు మామిడి వెంట నడిచారు. ఈ నేపథ్యం లో కలమట వర్గీయలు పలువురు యన్ డి ఎ కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావుకుగురువారం మద్దత్తు తెలియజేశారు. కురిగాం మాజీ సర్పంచ్ పైల లక్ష్మణరావు, నివగాం మాజీ సర్పంచ్ నూలు వీరబాధ్రస్వామి, హంస సర్పంచ్ మజ్జి వెంకటరావు,మాజీ సర్పంచ్ కొమరాపు వెంకటరావు, కర్లెమ్మ సర్పంచ్ లోతు గెడ్డ భగవాన్ దాసు నాయుడు, మాజీ సర్పంచ్ ఎద్దు కన్నం నాయుడు, యల్ రామచంద్రనాయుడు, దేశం అభ్యర్థి మామిడి గోవిందరావు కు మద్ద త్తు ప్రకటించారు. మండల సీనియర్ దేశం నేత కలమట కుటుంబానికి గత నల పై ఏళ్ల రాజకీయ చరిత్ర లో అత్యంత సన్నిహితుడగా వస్తున్న మండల పరిషత్ మాజీఉ పాధ్యక్షులు ఆగతముడి బైరాగి నాయుడు, ఆయన తనయుడు మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ మామిడి కి మద్దత్తు తెలియ జేశారు. కుంటిభద్ర బైరాగి నాయుడు ఇంటికి మామిడి వెళ్లి వారి మద్దత్తు కోరారు.నాయుడు కుటుంబం మామిడికి అందరి సమక్షంలో మద్దత్తు ప్రకటించారు.కొత్తూరు యస్ సి నేత టోం పల తిరుపతిరావును కొత్తూరు మామిడి కలిసి మద్దత్తు కోరగా ఆయన అంగీకరించారు. కలమట అనుచరులు రాకతో దేశం అభ్యర్థి మామిడి గోవిందరావు బలం మండలంలో అనూహ్యంగా పెరిగిందని రాజకీయ పరిశీల కులు భావిస్తున్నారు. గోవిందరావు వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు, ప్రముఖ న్యాయవాది వి సుధాకరరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఎద్దు దాస్ నాయుడు మాతల గాంధీ, దశరథ రావు, మాజీ సర్పంచ్ ఆగతముడి మాధవరావు, ముగితి కృష్ణారావు పాల్గొన్నారు.

బాబు సీఎం కావాలి.. మహిళల జీవితాల్లో వెలుగులు రావాలి

నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్

శ్రీకాకుళం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: మహిళల జీవితాలు బాగుపడాలన్నా, వెలుగులు రావాలన్నా చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అన్నారు. గార మండలం శ్రీకూర్మం పంచాయితీ పరిధిలోని యాళ్లపేట గ్రామంలో గుండ ప్రభాకర్, యాళ్ల శ్రీరాములు, యాళ్ల ధర్మారావు, యాళ్ల గారయ్య, కృష్ణారావు ఆధ్వర్యంలోనూ, , రాఘవపురం గ్రామంలో ఎన్ని సూరిబాబు, సి హెచ్ రమణ, ఎన్ని గోవిందరావు, ముద్దాడ శ్రీరాములు, ఎన్ని రమణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాగళం, బాబు సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు, కూటమి శ్రేణులతో కలసి పర్యటించిన స్వాతి శంకర్ కు స్థానికులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపాదనే లక్ష్యంగా, మద్యమే మార్గంగా సంపూర్ణ మద్య నిషేధ హామీని తుంగలోకి తొక్కి జగన్మోహనరెడ్డి అయిదేళ్ల పాలన సాగిందని విమర్శించారు. అక్క చెల్లమ్మలంటూ నాసిరకం మద్యంతో వారి తాళిబోట్లతో ఆడుకున్నారని మండిపడ్డారు. కోతలతో అమ్మ ఒడి, వాతలతో నాన్న బుడ్డి పథకాలతో జగన్ పాలన రోత పుట్టించిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎన్దియే ను ఆదరించి చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని, శ్రీకాకుళం ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గా గొండు శంకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ. జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలే తన వారసులుగా జీవించిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న

పలాస/మందస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ గ్రామంలో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న ఆగస్టు 16 1909 (16/8/1909) బారువ గ్రామంలో చిన్న గీత కార్మిక కుటుంబంలో జన్మించిన గౌతులచ్చన్న విద్యాభ్యాసం చేస్తూ ప్రజా జీవితంలో తన యొక్క ముద్రను చాటుకున్న వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న ప్రజా సంక్షేమమే తన ధ్యేయంగా ప్రజలే తన వారసులుగా జీవించిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న ఈయన గాంధీ గారి పిలుపుమేరకు 1930లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని సముద్రంలోని ఉప్పునీటితో ఉప్పును తయారుచేసి తమ అనుచరులకు తమ పార్టీకి సేవ చేసిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న. దేశ చరిత్రలోనే మొదటిగా రైతుల కోసం జై కిసాన్ పేరుతో పాదయాత్రను కొనసాగించిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న ఇచ్ఛాపురం నుండి మద్రాస్ ప్రెసిడెన్సీ వరకు జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా జై కిసాన్ ఉద్యమానికి ముందుండి నడిపిన వ్యక్తి మన సర్దార్ గౌతు లచ్చన్న పెద్దమనుషుల ఒప్పందంలో ఒక పెద్ద మనిషిగా ఉండి తన బాధ్యతను సక్రమంగా నిర్వహించిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న. ఈయన టంగుటూరి ప్రకాశం పంతులు మరియు గోపాల్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి ప్రజా జీవితమే తన జీవితముగా భావించిన వ్యక్తి గౌతు లచ్చన్న డాక్టర్ సర్ధార్ గౌతు లచ్చన్న 18 వ వర్ధంతి కార్యక్రమం ఈ రోజు శుక్రవారం ఉదయం పలాస నియోజకవర్గం లో మూడు మండలాల్లో, సోంపేట మండలం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గౌతు కుటుంబ అభిమానులు డాక్టర్ సర్ధార్ గౌతు లచ్చన్న గారికి ఘన నివాళులు అర్పించారు.

నియంతృత్వ పాలన కావాలా..?
రాజ్యాంగ పరమైనటువంటి పాలన కావాలా..?

జిల్లా కార్యదర్శి తామడ సన్యాసిరావు

పలాస/మందస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఫాసిస్ట్ బిజెపి నియంతృత్వ పాలను ఓడించమని పటిష్టమైన భారత ప్రజాస్వామ్యాన్ని నిర్మించమని పిలుపునిస్తూ బిజెపికి మద్దతిస్తున్న టిడిపి జనసేన పరోక్షంగా మద్దతిస్తున్న వై.ఎస్.ఆర్ సీపీని ఓడించమని కోరుతూ సిపిఐ ఎంఎల్లేబరేషన్ ఎన్నికల మేనిఫెస్టోను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ శ్రీకాకుళం జిల్లా నాయకులు కార్యకర్తలు ఈరోజు విడుదల చేయడం జరిగింది నేడు దేశం అత్యంత కీలకమైన సమయంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి, ఈ ఎన్నికల అన్నవి సాధారణమైన ఎన్నికలు ఈ ఎన్నికలు ఒక పోరాటాన్ని తలపించే విధంగా జరుగుతున్నాయి, నియంతృత్వ పాలన కావాలా? రాజ్యాంగపరమైన టువంటి పాలన కావాలా? ఏక పార్టీ నేతలతో పాలన కావాలా? అనే నిర్ణయించి ఈ ఎన్నికలలో ఈ పోరాటంలో ఓటర్ మహాశయులు రాజ్యాంగం ఇచ్చిన ఈ ఓటు హక్కును వినియోగించి భారత భవిష్యత్తును తేల్చవలసిన సమయం మీదని ఈ ఎన్నికల పోరాటంలో ప్రతి ఓటర్ చైతన్యవంతంగా ఈ నియంతృత్వ పాలన ఓడించి పటిష్టమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించి భారత ప్రజాస్వామ్యాన్ని నిర్మించే ఎన్నికలలో తమ ఓటును వినియోగించి మోడీ పాలనను వీడ్కోలు పలకమని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కోరుతూ ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తామడ సన్యాసిరావు, అలాగే అభ్యర్థి కామ్రేడ్ పోతనపల్లి కామేశ్వరరావు, కుత్తుం దుష్యంత, కుత్తుం లోకనాథం దున్న శ్రీనివాస్ పోతనపల్లి అప్పారావు మద్దెల మల్లేశ్వరరావు మద్దెల కైలాస్ మద్దెల నారాయణ పోతనపల్లి సుందరమ్మ, గేదెల జగదీష్ పోతనపల్లి వాసు మద్దెల రాజారావు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వమత ఆశీర్వాదంతో గౌతు శిరీష నామినేషన్

పలాస/మందస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష సర్వ మత ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలసర్వ మత ఆశీర్వాదం తీసుకున్నారు. నేతలు ఇంటివద్ద ఆశీర్వదించారు. అనంతరం తెదేపా కార్యాలయం నుంచి బలపరిచిన వ్యక్తులతో వెళ్లి. గౌతు శిరీష పలాస తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేశారు.

చైత్ర శుద్ధ ఏకాదశితో ఆలయాలు భక్తులుతో కిట కిట

పలాస/మందస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం పలాస మందస మండలంలోని ఉన్న సంతోషిమాత ఆలయం దుర్గమ్మ ఆలయంలు చైత్ర శుద్ధ ఏకాదశి సందర్భంగా భక్తిశ్రద్ధతో భక్తులు వేగు జాము నుండి వచ్చి. అమ్మవారికి పసుపు కుంకుమా తో పూజలు నిర్వహించారు భక్తులు తో ఆలయాలు సందడి వాతావరణం కనిపించింది. భక్తులు ప్రసాదం స్వీకరించారు.

జిల్లాకి ముఖ్యమంత్రి రాక

వైసిపి అధినేత వైయస్ జగన్

పలాస/మందస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మన ముఖ్యమంత్రి. వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి 24వ తేదీన సిద్ధం బస్సు యాత్ర ముగింపు కార్యక్రమం శ్రీకాకుళం జిల్లాలో టెక్కలి లో జరుగుతుంది కావున అధిక సంఖ్యలో మందస మండలం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైఎస్ అభిమానులు హాజరవ్వాలని ఈ సిద్ధం బస్ యాత్ర ముగింపు కార్యక్రమం జయప్రదం చేయాలని సర్పంచ్ సురేష్ పాణిగ్రహి ఒక ప్రకటన తెలిపారు.

ఎంఈఓల అధ్యక్షతన
ప్రధానోపాధ్యాయుల సమావేశం

నరసన్నపేట, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని మండల విద్యాశాఖ అధికారుల అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రధానోపాధ్యాయులు అందరూ ఎన్నికల నేపథ్యంలో అందుబాటులో ఉండాలని, పోలింగ్ స్టేషన్స్ కలిగిన పాఠశాలలను ఎన్నికల అధికారులకు అందుబాటులో ఉంచాలనిఆదేశించారు. రానున్న వేసవి సెలవుల్లో పాఠశాలలో ఉన్న విలువైన వస్తువులను భద్రపరిచి, జాగ్రత్తగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వంట పాత్రలు వంటగది లో ఉన్న సామాన్లను ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా భద్రపరచాలని, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించేందుకు కార్యాచరణతో ముందుకు వెళ్లి అధిక శాతం విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలి నాయుడు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

నిజాయితీకి నిదర్శనం వైఎస్సార్ కాంగ్రెస్

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: నిజాయితీకి నిదర్శనం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు.మాజీ కౌన్సిలర్ పొట్నూరు వెంకట రమణ (పొందూరు రమణ) మంత్రి ధర్మాన సమక్షంలో వైఎస్ఆర్సీపీ లో చేరారు. ఆయనకు వైఎస్సార్సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పొందూరు రమణ చేరికతో నగర శాఖకు బలం చేకూరిందన్నారు. సమాజం పై అవగాహన,సేవాతత్పరత ఉన్న వ్యక్తి పొందూరు రమణ అని మంత్రి ధర్మాన అన్నారు. శ్రీకాకుళం నియోజవర్గంలో నిజాయితీ గా బతికే వాళ్ళంతా వైఎస్ఆర్సీపీకి మద్దతు తెలుపుతున్నారు. ఎంతో ఆనందంగా ఉంది. ప్రజల మనసులు గెలిచేందుకు డబ్బు కాదు ముఖ్యం. నిజాయితీతో ఉన్న వాళ్ళే ప్రజల మనసులు గెలుస్తారు. చంద్రబాబువి అన్నీ స్వార్థపూరిత రాజకీయాలే...కేవలం గ్రాఫిక్స్ తో ఆ ఐదేళ్ల కాలం గడిపారు. ఆ రోజు దోమలపై దండ యాత్ర అన్నారు. ఎన్ని దోమలు చచ్చిపోయాయో మరి.. ఆయనకే తెలియాలి.. ఐదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వంతో ఆ రోజు కలిసి ఉన్నారు. విభజన అనంతరం రాష్ట్రానికి పరిహారం కింద 23 అత్యున్నత స్థాయి సంస్థలు కేంద్రం ఇస్తే ఒక్క సంస్థను కూడా మన జిల్లాకు ఇక్కడున్న ఎంపీ ఎందుకు తీసుకురాలేదు ? అని ప్రశ్నిస్తున్నాను. చంద్రబాబుకు విశాఖలో పరిపాలన రాజధాని పెట్టడం ఇష్టం లేదు. ఆయన దృష్టిలో రాజధాని అంటే వ్యాపార కేంద్రం. అందుకే అమరావతిని విశాఖ పరిపాలన రాజధానిగా వ్యతిరేకించే వాళ్ళు ఉత్తరాంధ్ర ఓటు అడిగేందుకు అర్హులు కారు. జగన్ సీఎం అయిన మొదటి రోజు నుంచే ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. అలానే విశాఖ కేంద్రంగా రాజధాని ఏర్పాటుకు కట్టుబడి ఉన్నారు. ఆ విధంగా ఇవాళ మన శ్రీకాకుళం జిల్లా టీడీపీ నాయకులు విశాఖ రాజధానిగా ఏర్పాటు చేయడంపై తమ స్టాండ్ ఏంటో చెప్పగలరా ? మీరు ఇవన్నీ గమనించాలి. మేలు చేసే ప్రభుత్వంకు మరోసారి మద్దతు ఇవ్వాలి అని కోరుతూ.. పార్టీ బలోపేతానికి పొందూరు రమణ లాంటి నాయకులు కృషి చేసి వైసీపీకి మరో విజయం దక్కేందుకు దోహదం కావాలి అని ఆకాంక్షిస్తున్నాను అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.

భారీ జనసమూహంతో నామినేషన్
దాఖలు చేసిను - కలిశెట్టి

రణస్థలం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: విజయనగరం పార్లమెంటు ఎన్డీఏ కూటమి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు నామినేషన్ కార్యక్రమం సందర్భంగా అశోక్ గజపతిరాజు బంగ్లాలో భారీ జనసామూహంతో సమావేశం నిర్వహించి అనంతరం భారీ ర్యాలీ తో జిల్లా కలెక్టరు కార్యాలాయనికి వెళ్ళి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రజల అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి వర్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపధ్యక్షురాలు శ్రీమతి ప్రతిభా భారతి ,సునిలా గజపతిరాజు, విజయనగరం అసెంబ్లి ఎన్డీఏ కూటమి అభ్యర్థి శ్రీమతి పూసపాటి అధితి విజయలక్ష్మి గజపతిరాజు ఎచ్చెర్ల అసెంబ్లి ఎన్డీఏ కూటమి అభ్యర్థి నడుకుదుటి ఈశ్వరరావు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, టీడీపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రమ్మల్లిక్ నాయుడు, చీపురుపల్లి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు, మరియు ఇతర నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హరిపురంలో సర్ధార్ గౌతులచ్చన్న 18వ వర్ధంతి

పలాస/మందస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస మండలం హరిపురం గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుడు ప్రముఖ యాపరవేత్త జీకే నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుమరియు గౌతు కుటుంబ అభిమానులు పాల్గొని డాక్టర్ సర్ధార్ గౌతు లచ్చన్న గారికి ఘన నివాళులు అర్పించారు.

షర్మిల చేతుల మీదుగా
బిఫాం అందుకున్న హాసిని వర్మ

భీమునిపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: భీమిలి శాసనసభ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హాసిని వర్మకు శుక్రవారం ఏపీసీసీ అధ్యక్షురాలు వై యస్ షర్మిలా రెడ్డి బీఫాం అందజేశారు. కర్నూలు జిల్లా ఆలూరులో ప్రచారం నిర్వహిస్తున్న వై యస్ షర్మిలా రెడ్డి 22 వ తారీఖున నామినేషన్ వేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న హాసిని వర్మకు బీఫాం అందజేశారు. ఈ సందర్భంగా హాసిని వర్మ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, రాహుల్ గాంధీకి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

తాకాశి వీధి శ్రీ నూకాంబికా ఆలయం
వద్ద తాగునీరు ఏర్పాటు

అనకాపల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ మిత్రా కేసీజీఎఫ్ అనకాపల్లి వారి ప్రసిద్ధి చెందిన తాకాశి వీధి శ్రీ నూకాంబికా అమ్మవారి దేవాలయం దగ్గర బాటసారుల దాహాన్ని తీర్చుటకు 2023 క్లబ్ సభ్యులు హాట్ అండ్ కూల్ వాటర్ మిషన్ ను శుక్రవారం బహూకరించారు. బండారు సతీష్ ప్రెసిడెంట్, అమర వెంకట రమణ సెక్రటరీ, సతీష్ కుమార్ ట్రెజర్, వరహాలరావు గవర్నర్ ఆధ్వర్యం లో క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ వేణు, మూర్తి, ఫణి, నగేష్, శ్రీను, నారాయణ అర్ ఎస్, రీజియన్ చైర్ పర్సన్ కడిమిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో దేవాలయం ధర్మకర్తలకు, పాలక వర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలను క్లబ్ మెంబెర్స్ తెలిపారు.

పద్మనాభం మాజీ వైసీపీ అధ్యక్షుడు
పుప్పాల అప్పలరాజు జనసేనలో చేరిక



పద్మనాభం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: మండల మాజీ వైసీపీ అధ్యక్షుడు రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పుప్పాల అప్పలరాజు శుక్రవారం పిటాపురంలో జనసేన ప్రతినిధి నాగబాబు ఆధ్వర్యంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. సమాజ అభివృద్ధి, పేద ప్రజల జీవన విదానాల మార్పు దిశగా ఉన్న జనసేన సిద్ధాంతాలు మెచ్చి జనసేనలో చేరినట్లు అప్పలరాజు అన్నారు. అలాగే పద్మనాభం మండలంలో జనసేన పార్టీ అభివృద్ధికి పాటుపడతారని అన్నారు. అప్పలరాజుతో పాటు పలువురు జనసేనలో చేరారు.

కేకే రాజుకి అభినందనలు
తెలియజేసిన కెవిఆర్ బృందం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: విశాఖ ఉత్తర నియోజకవర్గం వైయస్ ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు నామినేషన్ కార్యక్రమంలో కెవిఆర్ ఎస్టేట్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరా రెడ్డి పాల్గొనడం జరిగినది, కాయల సూరా రెడ్డి కె.వి.ఆర్ బృందంతో కలిసి కెకె రాజు కి అభినందనలు తెలిపారు, జరిగే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని తెలిపారు.

గంటాను కలిసిన ఎ.వి.ఆర్ గోపీరాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు సమక్షంలో గురువారం టిడిపిలో చేరిన అక్కరమాని వెంకట్రావు (ఎ.వి.ఆర్), మాజీ ఎంపీపీ గోపీరాజులు భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావును ఎంవీపి కాలనీలోని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. భీమిలి, విశాఖ తూర్పు నియోజవర్గాల్లో వెంకట్రావుకు మంచి పట్టుంది. 2019 ఎన్నికల్లో వెంకట్రావు సతీమణి విజయనిర్మల తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. భీమిలి, తూర్పు నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు – వెంకట్రావు, గోపీరాజులకు సూచించారు. రాజకీయ పరిస్థితుల గురించి వీరు చర్చించుకున్నారు.

ప్రజా ఉద్యమాల సారథి గౌతు లచ్చన్న

మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

అనకాపల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల సమస్యలు తెలిసి పరిస్కారం కోసం ఉద్యమాలు చేసిన గొప్ప నేత, ఉత్తరాంధ్ర వాసి స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు నేటి తరం యువత గుర్తు చేసుకోవాలని మాజీ మంత్రి, కూటమి అనకాపల్లి ఎంఎల్ఏ అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. శుక్రవారం గౌతు లచ్చన్న 18 వ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గౌతు లచ్చన్న బ్రిటిష్ ప్రభుత్వంకి జమీందారి వ్యవస్థకి వ్యతిరేకంగా ఉద్యమాలను నడిపిన గొప్ప వ్యక్తని అన్నారు. 1930 నుండి 1980 వరకూ అలుపెరుగని పోరాటం చేసారని, మహాత్మా గాంధీ పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తూ బహిష్కరణ లాంటి ఉద్యమాలు నడిపించారని అన్నారు. లచ్చన్న తాను పుట్టిన గ్రామం బారువలో హరిజన సేవా సంఘం ఏర్పాటు చేసి అస్పృశ్యతా నివారణ ఉద్యమం చేసిన గొప్ప మానవతావాదని కొనియాడారు. బర్మ కాందిశీకుల కోసం ఆచార్య రంగా, లచ్చన్న పెద్ద సభలు నిర్వహించి ప్రజా ఉద్యమాలకు మార్గం చూపారని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న 1948 లో రాష్ట్రంలో మొదటిసారిగా వెనుకబడిన తరగతుల ప్రజలు, వారి ప్రాథమిక హక్కులు, రిజర్వేషన్లు పొందేలా రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించి, దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో వెనుకబడిన తరగతుల జాబితా పునరుద్ధరణ చేసి విజయం సాధించారని అన్నారు. 1950 లో ఏర్పాటు చేసిన కృషికార్ లోక్ పార్టీ లో కీలక పాత్ర పోషించారని, ప్రకాశం పంతులు మంత్రి వర్గంలో పనిచేశారని అన్నారు. 1956 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ పెద్ద మనుషుల ఒప్పందం పై ఉన్న మూడు సంతకాల్లో లచ్చన్నది ఒకటి కావడం సంతోషకరమైనదని అన్నారు. దేశ చరిత్రలోనే సర్ధార్ వల్లబాయి పటేల్ తరువాత సర్ధార్ అనే గౌరవం పొందిన ఏకైక భారతీయుడు తెలుగు వాడు లచ్చన్న ఒక్కరే కావడం ఉత్తరాంధ్ర వాసులకు గర్వం ఉందని అన్నారు. గౌతు లచ్చన్నకి నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

జై జవాన్ అరికట్టాలీ అవినీతిపై
ఉత్తరాంధ్ర వీర సైనికులు విస్తృత సమావేశం

భీమునిపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: జై జవాన్ అరికట్టాలీ అవినీతి పై గుడివాడ శ్రీ హనుమాన్ జంక్షన్ ప్రాంగణంలో జరిపిన విస్తృత చర్చ సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా లో 2005 సం,,లో సుమారు 20 మందికి 90 ఎకరాలు లభించటం. అందులో ఒకరికి మాత్రమే అల్లూరి ఉత్తరాంధ్ర సైనిక ఫెడరేషన్ సభ్యులు సాహసోపేతంగా ముందుకు వెళ్లి భూ కబ్జా చేద్దాం అనుకున్న వారికి సైనికులు పోరాట ప్రతిభను రుచి చూపించి సాధించి పెట్టినది తెలుసుకున్న మిగతా వారు తమకూ న్యాయం చేయాలని కోరటం. ఆ విషయం పై క్షుణ్ణంగా అన్వేషణ చేస్తున్నా మని, ఇక సంతపేటలో ఉన్న భూమిని కారంపూడి కృష్ణమూర్తి ఆనంద పురంలో భూ రిజిస్ట్రేషన్ చేసిన ఒరిజినల్ దస్తా వేజులు తేలికా పోయాడు కావున త్వరలో కట్టడాలు కడతామని, అడిషనల్ లీగల్ సెక్రటరీగా తమ్మిన విజయ్ శంకర్ ని తీసుకొన్నామనీ, ఎక్కడ ఏ సమస్య లున్నా స్పీడ్ పరంగా ముందుకు సాగుదాం అని చైర్మన్ ప్రతి పాదించరని,ముందు రోజు మన జనరల్ సెక్రటరీ సరగడ వెంకట రెడ్డి యొక్క మాత, సోదరుడుకు పెద్దకర్మ రోజు ఉత్తరాంధ్ర వీర సైనికులు నివాళులు అర్పించా రని,. ఇక పాతపట్నం నియోజక వర్గంలో ఉన్న గార్ల (వీరులు) పాడు గ్రామంలో అచ్చట మాజీ మండల ప్రెసిడెంట్ గవర గోవింద రావు అధ్యక్షతన ఉత్తరాంధ్ర ప్రెసిడెంట్ తో పాటు సుమారు 20 మంది మాజీ వీర సైనికులుకు సన్మాన ప్రక్రియ జరిపించి ఈసారి ఢిల్లీకి ఒకరిని పంపిస్తాం అనడం హర్ష నీయమని, ఈ కార్యక్రమాల్లో సుమారు 200 మంది పాల్గొన్నా రని చిల్ల వెంకట రెడ్డి తెలియజేశారు.

నేను లోకల్.. అవంతి దేనికైనా సిద్ధం

ఆనందపురం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: అనందపురంలో శుక్రవారం వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగిన సందర్భంగా అవంతి శ్రీనివాస్ మాటలడుతూ కార్యాలయంలో నాయకులు అందరు నేను అనకాపల్లి వెళ్ళిపోతున్న అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు గంటా అతని అనుచరులు రోజూ మా నాయకులకు మా పార్టీలోకి ఫోన్లు చేస్తున్నారు చేరకపోతే బెదిరింపులు చేస్తున్నారు ఇలాంటి పనులు ఆపకపోతే ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు ఇవ్వడం జరుగుతుంది అందరి సర్పంచులకు ఫోన్లు చేసి డబ్బులు ఇస్తామని బెదిరింపులు చేస్తున్నారు రియర్ ఎస్టేట్ బ్రోకర్లు కొంతమంది ఉన్నారు వల్ల పని వాళ్లు చేసుకుంటే మంచిది వాళ్ళ రాజకీయాలకు తలదూర్చి వీరిని ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకోను గంటా కు ఆయన అనుచరులకు బిల్డర్స్ ఎటువంటి లంచాలు ఇవ్వనవసరం లేదు మీరు బెదిరింపులు చేస్తే మేము దేనికైనా సిద్ధం గతంలో వీళు ృ ప్రజలను పట్టించుకునే నాథుడు లేరు భీమిలి లో సుమారు 2500 కోట్లు సంక్షేమాన్ని, అభివృద్ధి కి ఖర్చు చేశాం జగన్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్ పై హత్యాయత్నం చేశారు ఆ ఘటనపై ఈ ప్రతిపక్షాలు హేళన చేస్తున్నారు వారిపై ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఉత్తరంలో అడుగడుగునా ఆత్మీయ స్వాగతం

24 వార్డులో కె కె రాజు ప్రచార జోరు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కి ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ మేరకు 24 వ వార్డు నక్కవానిపాలెం శివాలయం వద్ద 24 వార్డు కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నక్కవానిపాలెం, క్రాంతి నగర్ ప్రాంతాల్లో కె కె రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి వైసీపీని మళ్లీ గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజవర్గ ఎన్నికల పరిశీలికలు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు గారు, సీనియర్ నాయకులు జి వి రవి రాజు గారు, మాజీ కార్పొరేటర్లు, జీ వీ రమణి, బాక్సర్ రాజు, కో–ఆప్షన్ మెంబెర్ సేనాపతి అప్పారావు, కార్పొరేటర్లు వావిలాపల్లి ప్రసాద్, బర్కత్ ఆలి, కన్వీనర్ కర్రి మురళీకృష్ణారెడ్డి, అమర్ రెడ్డి, వార్డ్ అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, పి.సునీత, మరియు 24 వ వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారదులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి కొణతాల నామినేషన్ దాఖలు

అనకాపల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: అనకాపల్లి ఎంఎల్ఏ కూటమి అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ శుక్రవారం నామినేషన్ పత్రాలను గాంధీనగర్ ప్రాంతంలోని అర్ ఓ కార్యాలయం వద్ద జాయింట్ కలెక్టర్ జాహ్నవికి అందజేసారు. అనకాపల్లి

గ్రామ స్థాయి నుంచి తరలివచ్చిన కార్యకర్తలు

జనసేన పార్టీ కార్యాలయం నుంచి టీడీపి, బీజేపీ, జనసేన పార్టీల కార్యకర్తలు, నాయకుల నడుమ భారీగా వాహనాల పై ర్యాలీ బయలుదేరి రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నేరుగా అర్ ఓ కార్యాలయం వద్దకు చేరుకొని నామినేషన్ పత్రాలను దిగ్విజయంగా సమర్పించారు. ఈ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, తనయుడు రుత్విక్, మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి బుద్ధ నాగ జగదేశ్, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, మళ్ల సురేంద్ర, జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి దూలం గోపి, కొణతాల బాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో వైసీపీ ఎమ్మెల్యే నామినేషన్ దాఖలైంది

మెజార్టీ దిశగా ఫ్యాన్ గాలి విచడం మొదలైంది

యలమంచిలి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు (కన్నబాబు) వైసీపీ శాసన సభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. భారీ జన సందోహం నడుమ అట్టహాసంగా ర్యాలీగా బయలుదేరి రిటర్నింగ్ అధికారికి నామినేషన్లు సమర్పించారు. నామినేషన్ అనంతరం యలమంచిలి సెంటర్ లో ఓటర్లను ఉద్దేశించి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడారు. నియోజకవర్గం మొత్తం 185 రోజులు గడప గడపకు వెళ్ళి వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాభివృది అందించాము కాబట్టే ప్రతి ఇంటికి తెలియజేశామని, ప్రతి పక్షాలకు అటువంటి అవకాశం లేదని, రానున్న రోజులలో మరలా మరలా ప్రజల వద్దకు వెళ్ళి వైసీపీ చేసిన మంచిని వివరించాలని, ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు ఖాయమని కేవలం మెజార్టీ కోసం మాత్రమే పాటుపడాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే కన్నబాబు రాజు సూచన చేశారు. అనంతరం (ఎంపీ అభ్యర్థి) డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ...సీఎం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేయాలని, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో గెలుపుకు పునాదులని, నేడు జిల్లాలో జరిగే పోయే పోటీ నీతికి అవినీతికి అని, అతి సామాన్యుడైన తనను ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టిన ఘనత సిఎం జగన్ కే దక్కుతుందని, అందరికీ అందుబాటులో ఉంటే ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఆదరించే దిశగా తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సత్యవతి, వైసీపీ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముత్యాల నాయుడును అభినందించిన గంటా

ఆనందపురం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: టిడిపి క్యాడర్ను మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అందరి నాయకులను కలుపుకుంటూ అలాగే కొత్తవారిని తెలుగుదేశం పార్టీలో జాయిన్ చేయడానికి తమ వంతు కృషిగా ఎంతో మందిని పార్టీలో జాయిన్ చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నా రు. నిన్న చంద్రబాబు నివాసంలో మాజీ వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ అక్రమాన్ని విజయనిర్మల వెంకట్రావు దంపతులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు అందుకు ప్రధాన కారణం విశాఖ జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి జోగ ముత్యాలు, పార్టీకి తమ వంతు సేవలు అందించినందుకు భీమిలి తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ప్రత్యేకంగా ముత్యాలనాయుడు నుఅభినందించారు.

అంతర్ కళాశాల వైద్య విద్యార్థుల
క్రీడా పోటీల్లో ఎన్నారై విద్యార్థినుల ప్రతిభ

తగరపువలస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆశ్రమ్ మెడికల్ కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాలల వైద్య విద్యార్థుల క్రీడా పోటీల్లో విశాఖపట్నం కి చెందిన ఎన్నారై విద్యార్థినులు ఉత్తమ ప్రతిభతో టెన్నిస్, త్రో బాల్ పోటీల్లో బంగారు పతకం, వెండి పతకము లు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డా పీవీ సుధాకర్ విద్యార్థు లను అభినందించారు మిగతా విద్యార్థులను కూడా వీరిని మార్గదర్శకం గా చేసుకుని మరిన్ని పతకాలను సాధించాలని ఆశా భావం తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీధర్ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ డా. నరేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ. పి. శివ ప్రసాద్, ఫీజికల్ డైరెక్టర్ శ్రీ. గున్నాజీ మరియు తోటి విద్యార్థిని విద్యార్థులు పతకాలు సాదించిన విద్యార్థులకు అభినందనలు తెలియచేసారు.

భీమిలి నియోజకవర్గం స్వతంత్ర
అభ్యర్థిగా నాగమణి నామినేషన్

భీమునిపట్నం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: భీమిలి నియోజకవర్గం శాసనసభ స్వతంత్ర అభ్యర్థి నాగోతి నాగమణి శుక్రవారం నామినేషన్ వేశారు. ముందు గా ఆమె సంగివలస మూడు గుళ్ళు అమ్మవారిని దర్శించుకుని, తగరపువలస జంక్షన్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె తగరపువలస నుండి భీమునిపట్నం ర్యాలీగా వచ్చారు. భీమిలి ఆర్ డి ఓ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఎస్. భాస్కర రెడ్డి కి నామినేషన్ ను సమర్పించారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి నాగోతి నాగమణి మాట్లాడుతూ ఇంతవరకు జరిగిన నా ప్రజా పరిచయం కార్యక్రమం అంటే నాలుగున్నర నెలల ప్రయాణంలో మన భీమిలి ప్రజలు అందరూ నన్ను ఎంతగానో ఆదరించారని అన్నారు. ఈ రోజు నుండి మరింత ఎక్కువగా నన్ను ఆశీర్వదించి మరియు ఆదరించాలని కోరారు. తేది: 13.05.2024 న జరిగే పోలింగ్ న అత్యధిక మెజారిటీతో విజయం దిశగా నన్ను ప్రజలకు దగ్గర చెయ్యాలని స్వతంత్ర అభ్యర్థి నాగోతి నాగమణి కి మీ అమూల్య మైన ఓటు వేసి గెలిపించ వలసిందిగా స్థానికులకు అవకాశం ఇవ్వండి యువతను ఉత్తేజ పరచండి కొత్త వాళ్ళు అవకాశం ఇవ్వాలని కోరారు.

నిడారంబరంగా గౌతు శిరీష నామినేషన్

పలాస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: నియోజకవర్గం తెలుగుదేశం జనసేన, భాజపా కూటమి అభ్యర్థిగా, గౌతుశిరీష శుక్రవారం పలాస తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి భరత్ నాయక్ కు , ఎన్నికల నామినేషన్ పత్రాన్ని అందజేసి దాఖలు చేశారు.ఈ సందర్భంగా గౌతు శిరీష మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిని, గెలిపించి అని కోరారు.ప్రతి చేతికి పని పంటకు పండించే అన్నదాతలకు సాగునీరు అందించేలా లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు.సేవ్ పలాస తన సంకల్పమని వెల్లడించారురు.ఈసారి తప్పకుండా పలాసలో టిడిపి జెండా ఎగరవేస్తామని అన్నారు.ప్రజల ఆదరాభిమానంతోనే తన తండ్రి తన తాత చేసిన సేవలకు గుర్తింపు ఇచ్చి ఆదరిస్తున్నారని ప్రచారం తీర్చుకోవడానికి ప్రజాసేవ చేయడానికి తన విజయానికి సహకరిస్తారని అన్నారు.ఆమె స్వగృహంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి మత పెద్దల ఆశీర్వాదం తీసుకొని, తెలుగుదేశం కార్యాలయం నుంచి తనకు బలపరిచిన వ్యక్తులతో నామినేషన్ దాఖలు చేశార.ఈమెతో పాటు దానేటి పద్మజ పేరకట్ల విజయ్, వజ్ర గంగాభవాని వెంకన్న చౌదరి,పీ. విఠల్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా
అదీప్ రాజ్ నామినేషన్

అనకాపల్లి (పరవాడ), ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పెందుర్తి సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పెందుర్తి మండలం రాంపురం లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా తరలివెళ్ళి పెందుర్తి తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల రిట ర్నింగ్ అధికారి శేష శైలజకు పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాల ను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిపాదకులుగా రాష్ట్ర సిఈసి సభ్యు లు పైల శ్రీనివాసరావు, 96 వార్డ్ దాడి రమణ చిట్టి, 95వ వార్డ్ కార్పొరేటర్ ము మ్మా న దేముడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పూడి భగవాన్ జయరాం, పాల్గొన్నారు.

వైసిపి ఎంపీ అభ్యర్థి నామినేషన్

దగ్గరుండి అందజేసిన మంత్రి సీదిరి అప్పలరాజు

పలాస /మందస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పేరాడ తిలక్ ఈ నామినేషన్ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా పార్టీ పెద్దలతో కలిసి పాల్గొన్న మంత్రి సీదిరి అప్పలరాజు ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ నామినేషన్ పత్రాల ను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కి దగ్గరుండి అందజేసిన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తమ్మినేని సీతారాం మంత్రి ధర్మాన ప్రసాదరావు మరియు మందస. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, మందస. జడ్పిటిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ప్రచారం జోరు

పలాస/మందస, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు కుటుంబం వారసురాలు గౌతు శిరీష వజ్రపుకొత్తూరు మండలం కొత్తపేట పంచాయతీ దిబ్బవానిపేట లో ఇంటింటా ప్రచారం జోరు గా సాగింది ఈ ప్రచారంలో శిరీష మాట్లాడుతూ. వైసిపి దోచుకో దానికి దాచుకోడానికి తప్ప అభివృద్ధి పథకాలు అమలు ఆమడ దూరం ఉందని తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని ఇప్పుడున్న దొంగ ప్రభుత్వం లాగా మాటలు ప్రభుత్వం కాదు అని తెలుగుదేశం ప్రభుత్వంకీ. ఒక్క అవకాశం ఇవ్వమని ప్రచారంలో గౌతు శిరీష. కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామచంద్రపురం గ్రామంలో

అగ్నికి ఆహుతైన ఇల్లు

జలుమూరు, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: జలుమూరు మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీలో గల రామచంద్ర పురం గ్రామంలో గేదల గౌరమ్మ, భర్త పేరు కర్రన్న వారి ఇల్లు అగ్నికి కాలిపోయింది, సుమారుగా లక్ష రూపాయలు ఆస్తి నష్టం ఉండవచ్చును అని అంచనా వేశారు,అ సమయంలో ఇంచార్జ్ ఆర్ఐ విజయ్ కుమార్, వీఆర్వో వెంకటరమణ, ఆ ఇల్లు పై దర్యాప్తు చేసి తహసీల్దార్ సిహెచ్ నాగమ్మ కు నివేదికను సమర్పించారు, అ నివేదికను తహసీల్దార్ సిహెచ్ నాగమ్మ ఉన్నత అధికారులకు పంపించి వారికి న్యాయం చేస్తామన్నారు.

మామిడి నామినేషన్‌కు బీజేపీ నేత సిరిపురం

కొత్తూరు, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: పాతపట్నం దేశం అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ నేత సిరిపురం తేజేశ్వరరావు, ఆయన అనుచరులతో పాల్గొన్నారు. యన్ డి ఎ కూటమి అభ్యర్థి మద్దత్తు గా పాల్గొన్నారు. కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు విజయానికి కృషి చేస్తామన్నారు. కేంద్రంలో, రాష్ట్రం యన్ డిఎ కూటమి ప్రభుత్వాలు ఏర్పాటు వలన రాష్ట్రభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని ఆయన అన్నారు ప్రజలు కూటమి అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అభివృద్ధిని కాక్షించే ప్రజలు విజ్ఞత తో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు బిళ్లంగి ఉమామహేశ్వరరావు జిల్లా కార్యదర్శి వి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 24 నుండి

విద్యార్థులకు వేసవిశలవులు

వంగర, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఈ నెల 24 నుండి విద్యార్థులకు వేసవి శలవులను ప్రక టించారు. పరీక్షల కాలం చివరికి వచ్చేసిం ది. స్కూల్స్‌కి ఆఖరి రోజు కూడా దగ్గర పడింది. దీంతో విద్యార్థులందరూ కూడా తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకో తెలుసా.? సమ్మర్ హాలిడేస్ ప్రకటిస్తారు కాబట్టి, ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా స్కూల్స్‌కు పరీక్షల కాలం చివరికి వచ్చేసింది.స్కూల్స్‌కి ఆఖరి రోజు కూడా దగ్గరపడింది. దీంతో విద్యార్థులందరూ కూడా తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకో తెలుసా.? సమ్మర్ హాలిడేస్ ప్రకటిస్తారుకాబట్టి,ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్రంలోని స్కూల్స్‌కు నెలకు పైగా వేసవి సెలవులు ఉండనున్నాయి. ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో, ఈ సెలవులను మరికొన్ని రోజులు పొడిగించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.రోజురోజుకూ పెరుగుతోన్న ఉష్ణో గ్రతల నేపథ్యంలో మార్చి 18 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమయ్యాయి. సమ్మర్ హాలిడేస్ ఏప్రిల్ 24 నుంచి ప్రారంభమవుతాయి. అలాగే జూన్ 13 వరకు ఈ వేసవి సెలవులు కొనసాగుతాయని సమాచారం. అంటే దాదాపుగా 50 రోజులు ఈసారి ఏపీలోని స్కూల్స్‌కి వేసవి సెలవులు ఉండనున్నాయని చెప్పాలి.

50 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలో చేరిక

రామభద్రపురం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: సీఎం జగన్‌కు తామంతా అండ మండల కేంద్రానికి చెందిన కండువాలువేసి ఆహ్వానించిన ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో తమకు మేలు జరిగిందని రానున్న ఎన్నికలలో సమంత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటామని మండల కేంద్రానికి చెందిన పలువురు కార్యకర్తలు తెలిపారు మండల కేంద్రంలోని గుడ్ ఆఫ్ వీడికి చెందిన టిడిపి 50 కుటుంబాలు వీడి స్థానిక పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకుడు కనిమేరక అప్పారావు ఆధ్వర్యంలో శు క్రవారం సమక్షంలో వైయస్సార్సీపీలో చేరారు ఎంపీపీ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు గనగళ్ల శ్రీనివాసరావు గంట లక్ష్మణరావు ఎరుపల్లిజి వాసుపల్లి రాము ఎరుపల్లి వెంకటరమణ మరిపల్లి రాము వాసుపల్లి దాసు మారుపల్లి సత్తయ్య తదితరులు పార్టీలో చేరిన వారు ఉన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపిలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు లబ్ది పొందుతున్న అన్నారు రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి విజయానికి సాయి శక్తుల కృషి చేస్తామని అన్నారు అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్ తోనే పేద ప్రజలు కు మరింత మేలు జరుగుతుందన్నారు ఆయన హాయంలో అన్ని ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు అయ్యాయని మళ్లీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు మరోసారి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పల నాయుడు గెలిపించేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి నీ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల సొసైటీ అధ్యక్షుడు చొక్కాపు రామకృష్ణ మండల జేఏసీ కన్వీనర్ చింతల సింహాచలం నాయుడు సీనియర్ నాయకుడుకనిమేరక అప్పారావు తదితరులు పాల్గొన్నారు

మంచి చేశామని నమ్మితే గెలిపించండి : బొత్స

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొత్స నామినేషన్

చీపురుపల్లి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి బి శాంతి కి అందజేశారు. నామినేషన్ సందర్భంగా గరివిడి బొత్స క్యాంపు కార్యాలయంలో బొత్స సత్యనారాయణ ఆయన సతీమణి విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి అనంతరం స్థానిక మూడురోడ్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయం అని బొత్స సత్యనారాయణ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం చేశామని నమ్మితేనే ఓటువేసి గెలిపించాలని కోరారు. కూటమి నాయకుల్లా కల్లబొల్లి మాటలు చెప్పమని, ఏవైతే హామీలు ఇచ్చామో వాటిని అమలు చేసిన ఘనత వైసీపీ దే నన్నారు. నియోజకవర్గంలో మూడు మండలాలకు తాగు, సాగునీరు అందించామని, మెరకముడిదాం మండలంలో సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఏ విధంగా 9 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలు గెలుచుకున్నామో అదేవిధంగా మే 13న జరగబోయే ఎన్నికలలో భారీ మెజారిటీతో మళ్లీ అన్ని స్థానాలను గెలిపించుకోబోతున్నామని చెప్పారు. రెండు దశాబ్దాల కాలంగా చీపురుపల్లి ప్రాంతాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని మరో అవకాశం ఇస్తే ప్రజలకు మరింత మంచి చేసి ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి పరుచుతామన్నారు. ఇక్కడ టిడిపికి అభ్యర్థులు ఎవరు దొరక్క వేరే ప్రాంత వ్యక్తిని ఇక్కడికి వలస తీసుకు వచ్చారని ఆయనకు ఈ ప్రాంత ప్రజల అవసరాల పట్ల ఎటువంటి అవగాహన లేదని, ఎన్నికల ముగిసిన సాయంత్రం ఆయన ఎక్కడుంటారో కూడా తెలియదని, కనుక ఈ ప్రాంత ప్రజలకు నిరంతరంగా అందుబాటులో ఉండే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలందరూ ఆశీస్సులు ఇవ్వాలని కోరారు. ఈ ఐదేళ్లు సీఎం జగన్ నేతృత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలు యధాతథంగా కొనసాగాలంటే రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ బొత్స సత్యనారాయణని చీపురుపల్లి శాసన సభ్యులుగా, బెల్లాన చంద్రశేఖర్ ని పార్లమెంట్ సభ్యులుగా, జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా గెలిపించాలని అభ్యర్థించారు. అంతకు ముందు గరివిడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి చీపురుపల్లి మూడు రోడ్లు జంక్షన్ వరకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ స్థానిక మూడు రోడ్లు జంక్షన్ వద్దకు చేరుకుంది. ఆయనతో విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, యువ నాయకులు డాక్టర్ బొత్స సందీప్, నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, ఎంపీపీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అట్రాసిటీ పేరుతో జిరాయితీ భూమి దురాక్రమణకు ప్రయత్నం

- పోలీసు శాఖలో పనిచేస్తున్నారని చెపుతూ దౌర్జన్యం
- బీసీల పై ఎస్టీల దాష్టీకంపై చర్యలు తీసుకోవాలి

రామభద్రపురం, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: అట్రాసిటీ పేరుతో జిరాయితీ భూమి దురాక్రమణకు చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని,పోలీసు శాఖలో పనిచేస్తున్న వ్యక్తి వారి తమ్ముడు బీసీల పై ఎస్టీ ల పేరుతో దౌర్జన్యం చేస్తూ మరలా బాదితులమైన మాపైనే కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని సదరు బాదితులు కోరుకొండ సత్య నారాయణ,కేతిరెడ్డి వేణు వారి మద్దతు దారులు సుమారు 30 మంది తో కలిసి శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్లో ఏఎస్ఐ చిన్నయ్యను కలిసి తమకు న్యాయం చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బూసాయవలస జాతీయ రహదారి పక్కన సర్వే నంబర్ 58-10 బి లో తమ పేరిట సుమారు 35 సెంట్ల మెట్టు భూమి ఉందన్నారు.ఇది ఎన్నోయేళ్లగా తమ స్వాధీనంలో ఉంటూ పాస్ బుక్ తదితర అన్ని హక్కులతో తమ ఆధీనంలో ఉందన్నారు. అయితే ఈ భూమిపై పోలీసు శాఖలో పనిచేస్తున్న దుక్క శంకరరావు,ఆర్టీసీ బస్సు డ్రైవర్గా పనిచేస్తున్న దుక్క త్రినాధ్ ఎస్టీ కులం పేరుతో తమ భూమిని దురాక్రమణ చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.దీనిపై గత ఏడాది నవంబర్లో మండల సర్వేయర్ ఇరుపార్టీల సమక్షంలో సర్వే చేసి ఎండార్స్మెంట్ లెటర్ మా పేరుమీద ఇవ్వడం జరిగిందన్నారు. ఐనప్పటికీ దు క్క కుటుంబీకులు శాంతించక వివిధ పర్యాయాలు దౌర్జన్య కాండ కొనసాగించా రన్నారు. దీనిపై అప్పట్లో స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదులు నమోదు చేయడం జరిగిందన్నారు.శంకరరావు డిపార్ట్మెంట్లో ఆర్ఐ గా పనిచేయడం వారి సోదరుడు కూడా ప్రభుత్వ ఉద్యోగి కావడం దానికి తోడుగా వారు ఎస్టీ సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన మాపై పరుష పదజాలంతో దూషణలు చేస్తూ అధికార దర్పంతో నానా యాగీ చేస్తూ దౌర్జన్యం చేయడం పరిపాటిగా వస్తుందన్నారు. అట్రాసిటీ కేసు పేరుతో బయకంపితులని చేస్తూ ఉండటంపై ఈ ఏడాది ఫిబ్రవరి 29న పోలీసు స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ మరలా ఈ నెల 16న మాపై గొడవకి దిగి భూమి ఇవ్వకపోతే మీ జీవితాలు నాశనం చేస్తామని,అట్రాసిటీ కేసులు వేసి జైలుకు పంపిస్తానని దౌర్జ న్యం చేస్తూ రాళ్ళ దాడి చేశారని వాపోయారు. శంకర్రావు, త్రినాధ్, వారి బందు వుల చేతుల్లో మాకు ప్రాణాపాయం ఉందని పోలీసు పేరుతో దమనకాండకు ప్రేరేపిస్తున్న శంకర్రావు,ఆర్టీసీ డ్రైవర్ త్రినాధ్ ల పై చర్యలు తీసుకోవాలని, తమపై నమోదు చేసిన కేసులుపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి నిబంధనల మేరకు మా భూమిపై హక్కులు కల్పించాలని కోరారు. ఇటువంటి జుగుప్స కలిగించే సంఘటనలు జరగకుండా రక్షణ కల్పించాలని ముక్తకంఠంతో కోరారు.

ఎమ్మెల్యే శంభంగి నామినేషన్‌కు పోటెత్తిన జనం

- జనసంద్రమైంది వీర బొబ్బిలి
- గెలుపు తధ్యం అంటున్న శంభంగి

బొబ్బిలి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: బొబ్బిలి నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి అభ్యర్థి శంభంగి వెంకట చిన అప్పలనాయుడు నామినేషన్ కు జనం పోటెత్తారు. ఈ మేరకు శుక్రవారం వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు తో బొబ్బిలి పట్టణం పులకరించింది. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి వేణుగోపాల్ స్వామి కోవెల వద్దకు వెళ్ళి స్వామిని దర్శించుకున్నారు.అనంతరం బలిజిపేట రోడ్డు మీద గా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంభంగి కార్యకర్తలు, అభిమానుల ను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని,అందు నిదర్శనం ఇక్కడికి వచ్చిన జనాలు అని తెలిపారు. రాష్ట్రంలో 175 కి 175 ఎమ్మెల్యే స్థానాలు, 25 కి 25 ఎంపి స్థానాలు గెలుచుకుని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. పేదలకు మేలు జరగండతో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. అవ్వా, తాతలు కు వాలంటీర్లు ద్వారా పింఛన్లు పంపిణీ చేయడం వల్ల సంతోషంగా ఉన్నారని తెలిపారు. తన హయాంలో బొబ్బిలి నియోజకవర్గం నాకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. గత పాలకుల హయాంలో ఏమి అభివృద్ధి చేయలేదని వాళ్ళ కు ఓటు అడిగే హక్కు లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణం , రూరల్, బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

మాడుగుల టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా పైలా ప్రసాదరావు నామినేషన్

మాడుగుల, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి మాడుగుల టిడిపి అభ్యర్థి పైలా ప్రసాదరావు నామినేషన్ ఘట్టం విజయవంతంగా పూర్తయింది. నాలుగు మండలాల నుంచి టిడిపిలో పైలా ప్రసాదరావు వర్గీయులు, అభిమానులు, సానుభూతిపరులు, మద్దతుదారులు పైలా నామినేషన్ కార్యక్రమానికి పోటెత్తారు. వందలాది కార్లు, ఆటోలు, బైకులుపై వేలాదిమందిగా మాడుగుల తరలి వెళ్లారు. ప్రజలకు సేవచేయాలనే పదిహేనేళ్ల నా శ్రమ, నిరీక్షణ ఫలించనుందని ఆశిస్తున్నానని అన్నారు. 15 సంవత్సరాలుగా మమ్మల్ని నడిపించిన ప్రజలే మాకు కొండంత అండ, దండ అవే మాకు శ్రీరామరక్ష అని చెప్పారు. మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నో కష్టాలు,అవమానాలు పార్టీలో కుట్రలు, ప్రత్యర్థు ల కుట్రలు వంటి ప్రతికూల పరిస్థితుల్లో చంద్రబాబు నాకు టికెట్ ఇవ్వడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మాడుగుల ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇస్తారని కోరుతున్నానన్నారు. నా నామినేషన్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుండి పాల్గన్న టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, అభిమానులకు కృతజ్ఞతలు అన్నారు. 30రోజుల్లో నా పెర్ఫార్మన్స్ చూసి తీసేస్తారని రూమర్స్ వస్తున్నాయని,ఆ వదంతులే కనుక నిజమైతే అధిష్టానం పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. రెండున్నరేళ్లుగా పార్టీకి వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేసిన వ్యక్తిని ఎందుకు తీసేయలేదని అడిగారు. టికెట్ ఎవరికి వచ్చినా పని చేస్తామని దేవుడి ఎదుట ప్రమాణం చేసి నేడు మాట తప్పుతున్న నేతలను ఓటర్లు ప్రశ్నించాలని విజ్ఞప్తి చేశారు. దేవుడినే లెక్క చేయని వారికి ఓటర్లు ఒక లెక్కా? అని అన్నారు. మాట మార్చిన అలాంటి నేతలను ఓటర్లు తమ వద్దకుచేరనీయ వద్దని ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు నామినేషన్ సందర్భంగా మాడుగుల వచ్చిన నియోజకవర్గం నాలుగు మండలాల టీడీపీ శ్రేణులు,అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. పలువురు నేతలపై పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. శ్రీకాకుళంలో రెండు సీట్లు, రాజ మండ్రిలో ఒక సీటు పెందుర్తికి లేక మాడుగులలో మరో సీటు అంటూ రాజకీ యం చేస్తున్నారని పరోక్షంగా కింజరాపు కుటుంబాన్ని ఉద్దేశించి ప్రసాదరావు పార్టీ శ్రేణులకు తెలిపారు. మీరు 15 ఏళ్లుగా ఇటుక మీద ఇటుక వేసి ఇల్లు కట్టుకున్నాక మరొకరు వచ్చి గృహప్రవేశం చేస్తానంటే మాడుగుల ప్రజలు ఊరుకుంటారా అని ప్రశ్నించారు.మాడుగుల అభ్యర్థి పైలా ప్రసాదరావు మాత్రమే ఫైనల్ అని ఈ నెల 12వ తేదీన చీడికాడ బహిరంగ సభలో స్పష్టంగా చెప్పిన అనకాపల్లి ఎంపీ బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ మాట తప్పితే మాడుగుల నియోజకవర్గ ప్రజలు నమ్మరని ప్రసాదరావు అన్నారు. నా వద్ద డబ్బులు లేవని అసత్య ప్రచారాలు చేస్తూ మాడుగులలో అభ్యర్థిని మార్చ మనడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. కడప రాజకీయాలు అనకాపల్లిలో కుదరవని సీఎం రమేష్ కు ప్రసాదరావు హితవుపలికారు.

సాహిఉత్తరాంధ్రత్య సమ్మేళనానికి

గౌరీ నాయుడికి ఆహ్వానం

లక్కవరపుకోట, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ రచయిత, సాహితీవేత్త డాక్టర్ కిలారి గౌరీ నాయుడుకి ఉత్తరాంధ్ర సాహిత్య సమ్మేళనానికి ఆహ్వానం అందింది.అని అయన శు క్రవారం విలేకర్లకు తెలిపారు ఆంధ్ర విశ్వ కళాపరిషత్ మరియు ట్రాన్స్ డిసిప్లనరి రీసెర్చ్ హబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 25న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సాహిత్య రంగ ప్రతినిధుల సదస్సులో పాల్గొంటారు. ఉత్తరాంధ్ర సాహిత్యంలో సామాజిక చైతన్యం అనే అంశంపై గౌరీ నాయుడు ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కవి సమ్మేళనంలో పాల్గొని కవితా గానం చేస్తానని తెలిపారు ఈ . సదస్సుకు కన్వీనర్ ప్రొఫెసర్ అయ్యగారి సీతారత్నం, కో- కన్వీనర్ డాక్టర్ విజయభారతి తనని ఆహ్వానించినట్లు గౌరీ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు, సాహితీ మిత్రులు, కళాకారులు గౌరీ నాయుడుకి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

కోండ్రు నామినేషన్‌కు పెద్ద ఎత్తున

వంగర నుండి తరలిన టీడీపీ శ్రేణులు

వంగర, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: రాజాం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కోండ్రుమురళీమోహన్ నామి నేషన్ కార్యక్రమానికి వంగర మండలం నుండి అన్ని గ్రామాలనుండి తెలుగు దేశంముఖ్య నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెల్లటం కనిపించింది.మండలంలో గల 29 గ్రామ పంచాయతీల్లో గల 37 గ్రామాల నుండి తెలుగు దేశం పార్టీ నేతలు రాజాం నామినేషన్ కార్యక్ర మానికి తరలి వెళ్ళారు.ప్రతీ గ్రామంనుండి 50 మందికి , 300 ఆపై కార్యకర్తలు వెళ్ళటం కనిపించింది.మండల ముఖ్యనాయకులుజి మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు బొత్స వాసు దేవరావు నాయుడు,మాజీ ఏఎంసీ ఛైర్మెన్,మాజీ ఎంపీపీ పైల వెంకట రమణ,తెలుగు దేశం రాజాం బిసీ సెల్ అధ్యక్ష్యురాలు ఎల్.ధనలక్ష్మి,ఉపాధ్యక్షురాలు గంట పద్మ,నియోజక వర్గ ఏస్. సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి, తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన్ రావు,మాజీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బెజ్జిపురపు త్రినాదులు, సీనియర్ నాయకులు ఉదయాన మురళీకృష్ణ, తెలుగు దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనువాస రావు,సర్పంచులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తెలుగు దేశంపార్టీ ముఖ్య కార్యకర్తలు, తదితరులు హాజరయ్యారు.

వైఎస్సార్ సిపి వీడి తెలుగుదేశం పార్టీలో చేరిక

బొబ్బిలి, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: బొబ్బిలి మున్సిపాలిటీలో గల 26వ వార్డుకు చెందిన ప్రస్తుత వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు రెడ్డి సత్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి వారితో పాటుగా సుమారు 50 కుటుంబాలను తెలుగు దేశం పార్టీలో చేరారు.ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి కోటలోకి తీసుకువచ్చి నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ శ్రీ బేబినాయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేర్పించడం జరిగింది.వారందరికీ బేబినాయన గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరినటువంటి వారి లో ముప్పాల నరసింగరావు,రెడ్డి రవీంద్ర,పెంట జగన్నాధం,పెంట లక్ష్మణరావు మడక శ్రీనివాసరావు,దుర్గాసి సత్యారావు, ఎం. సత్యనారాయణ,బొత్స సన్యాసమ్మ, గొండ సాయికుమార్, ఎస్ సింహాచలం తదితరులు ఉన్నారు. అనంతరం బేబినాయన మాట్లాడుతూ మండలంలో నా పక్కి, చింతాడ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగు దేశం పార్టీలో చేరాలని చెప్పారు.

నామినేషన్ దాఖలు చేసిన

ఉమ్మడి కూటమి అభ్యర్థి బోనెల

పార్వతిపురం రూరల్, ఏప్రిల్ 19, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమి అభ్యర్థిగా బోనాల విజయ్ చంద్ర తన నామినేషన్ పత్రాలను శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ కే .హేమలతకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవిలు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, పార్టీ కీలక నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు తో కలిసి విజయ్ చంద్ర నామినేషన్ను పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. ముహూర్తం సందర్భంగా నామినేషన్ వేసినట్లు పార్టీ వర్గాలు తెలియజేశాయి. ఈనెల 24వ తేదీన భారీ ర్యాలీతో విజయ్ చంద్ర నామినేషన్ వేస్తారని సమాచారం.

ఘనంగా లోకం నాగ మాధవి నామినేషన్

నెల్లిమర్ల, టిడిపి, జన సేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే.అభ్యర్థి లోకం నాగమాధవి భారీ